నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 8-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 273 పేజీలు:6 వెల: రూ.1/-

11న కలెక్టర్ల కాన్ఫరెన్స్.. మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం కేసీఆర్ భేటీ..

హైదరాబాద్, జులై 7: ఈ నెల 11న ధరణి సమస్యలపై కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 15నుంచి రాష్ట్రంలో రెవెన్యూ సదస్సుల నిర్వహించాలన్న సర్కార్ యోచన నేపథ్యంలో తొలుత ఆయా అంశాలపై చర్చించేందుకు కలెక్టర్లతో సమావేశం కావాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు.

ఈ నేపథ్యంలో కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం కేసీఆర్ చర్చించనున్నారు. ఈ మేరకు ప్రగతి భవన్‌లో జరిగే కాన్ఫరెన్సుకు హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు 11న ఉదయం 11 గంటలకు ప్రగతి భవన్‌కు చేరుకోవాలని ప్రభుత్వం సమాచారం అందించింది.

45 మందితో కొలువుదీరనున్న మహారాష్ట్ర మంత్రివర్గం!

ముంబై, జులై 7: మహారాష్ట్ర నూతన మంత్రివర్గం 45 మందితో కొలువుదీరనున్నట్లు తెలుస్తోంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ షిండే ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రివర్గ కూర్పుకు తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే మొత్తం 45 మందితో కొలువుదీరే మంత్రివర్గంలో బీజేపీ నుంచి 25 మంది మినిస్టర్లుగా ప్రమాణం చేసే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన మరో 13 మంది కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశ ఉంది. ఈ 45 మందిలో చాలా మంది కొత్తవారే ఉంటారని వార్తలు వస్తున్నాయి.

శివసేనకు చెందిన ఎమ్మెల్యే ఏక్‌నాథ్ షిండే.. బీజేపీ నాయకత్వంతో జతకట్టి ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వాన్ని పడగొట్టి.. అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో బీజేపీ, శివసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఆ రాష్ట్ర సీఎంగా ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం చేశారు.

పెంచిన గ్యాస్ ధరలపై భగ్గుమన్న జనం

హైదరాబాద్, జులై 7:పెంచిన గ్యాస్ ధరలపై ప్రజలు భగ్గుమన్నారు. పెరిగిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టాలని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపునకు తెలంగాణ వ్యాప్తంగా విశేష స్పందన లభించింది.

అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారు. గ్యాస్ స్లవ్‌లపై కట్టెలు పెట్టి మోదీ ప్రభుత్వం పై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పలు చోట్ల మోదీ దిష్టి బొమ్మలను దహనం చేశారు.

పేదలకు పెను భారంగా మారిన పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ నిరసన కార్యాక్రమాల్లో పాల్గొన్నారు.

యాదాద్రీశునికి 30 తులాల బంగారం విరాళం: బోయినపల్లి వినోద్

యాదాద్రి, జులై 7: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి విమాన గోపురానికి స్వర్ణ తాపడానికి బంగారం విరాళాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆలయ గోపురానికి బంగారంతో తాపడం చేయించడానికి రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు తమ వంతుగా బంగారం విరాళంగా ఇస్తున్నారు. తాజాగా రాష్ట్ర ప్రణాళికసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ 30 తులాల బంగారాన్ని విరాళంగా సమర్పించారు. ఈ మేరకు గురువారం ఉదయం ఆలయ ఈవో గీతకు ఆయన సతీమణి బోయినపల్లి మాధవి అందజేశారు.కాగా, తిరుమల తరహాలో ఆలయ విమాన గోపురానికి బంగారం తాపడం చేయించనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీనికోసం 125 కిలోల పుత్తడి అవసరమవుతుందని ప్రకటించిన విషయం తెలిసిందే.

రోడ్డు పక్కన వెళ్తున్న యువతిని కారుతో గుద్ది చంపబోయారు

హైదరాబాద్, జులై 7:హైదరాబాద్ రాజేంద్రనగర్ లో దారుణం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన వెళ్తున్న యువతిని కారుతో గుద్ది చంపబోయారు. యువతిని ఢీ కొట్టిన వెంటనే అదే కారుతో పారిపోయారు. ఈ ఘటన అంతా సీసీటీవీ కెమెరాలో స్పష్టంగా రికార్డ్ అయ్యింది. రక్తపు మడుగుల్లో రోడ్డు పై పడి పోయిన యువతిని స్థానికులు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ యువతీ పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్స్ చెపుతున్నారు.

పోలీసులు మాత్రం రోడ్డు ప్రమాదం గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కానీ సీసీ ఫూటేజ్ లో మాత్రం స్పష్టంగా రోడ్డు పక్క నుండి నడుచుకుంటూ వెళుతున్న యువతిని కారు తో ఢీ కొట్టి పారిపోయినట్లు తెలుస్తోంది. రోడ్డు పై కారు ముందుకు తీసుకొని వెళ్లి రివర్స్ చేసి మరి ఎదురుగా వస్తున్న యువతిని ఢీ కొట్టారు. ఈ వ్యవహారం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అది రోడ్డు ప్రమాదమా..? లేక హత్య అనే విషయాన్ని పోలీసులు తేల్చాల్సి ఉంది. కుటుంబ సభ్యులు కూడా రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదు చేయడం పలు అనుమానాలకు దారి తీస్తుంది.

మోడీ పాలనలో వంట గదుల్లో మంటలు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జులై 7:పెట్టుబడిదారులే రాష్ట్రానికి అతిపెద్ద బ్రాండ్ అంబాసిడర్లని సీఎం కేసీఆర్ అంటుంటారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో పరిశ్రమల కోసం అనువైన పాలసీ అమల్లో ఉందని స్పష్టం చేశారు. శంషాబాద్‌లో సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ ఎంఆర్ఐ ఫెసిలిటీని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పరిశ్రమల కార్యదర్శి జయేశ్ రంజన్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మెగా ఏరో ఇంజిన్ ఎంఆర్ఓ ఏర్పాటుకు శాఫ్రాన్ నిర్ణయించిందని తెలిపారు. హైదరాబాద్‌లో శాఫ్రాన్ ఏర్పాటు చేసే ఎంఆర్ఓ ప్రపంచంలోనే పెద్దదని చెప్పారు. ప్రపంచస్థాయి సంస్థ భారత్‌లో ఏర్పాటు చేసే మొదటి ఇంజిన్ ఎంఆర్ఓ అని పేర్కొన్నారు. ఎంఆర్ఓ, ఇంజిన్ టెస్ట్ సెల్ పెట్టుబడి దాదాపు రూ. 1200 కోట్లు అని తెలిపారు. 800 నుంచి వెయ్యి మంది దాకా ఉపాధి లభిస్తుందన్నారు. శాఫ్రాన్ నిర్ణయం హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు ఇతర సంస్థలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. పెట్టుబడిదారులే రాష్ట్రానికి అతిపెద్ద బ్రాండ్ అంబాసిడర్లని సీఎం కేసీఆర్ అంటుంటారని గుర్తు చేశారు. తెలంగాణలో పరిశ్రమల కోసం అనువైన పాలసీ అమల్లో ఉందన్నారు. విమాన రంగంలో కేంద్రం నుంచి తెలంగాణకు అనేక అవార్డులు వచ్చాయని తెలిపారు. ఆవిష్కరణల కోసం టీ హబ్ వంటి ప్లాట్‌ఫాంను అందుబాటులోకి తీసుకొచ్చామని కేటీఆర్ పేర్కొన్నారు.

శంషాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ ఎంఆర్ఐ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్, జులై 7:శంషాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ ఎంఆర్ఐ ఫెసిలిటీని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. రూ. 1200 కోట్ల పెట్టుబడితో ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఎంఆర్ఐ ఫెసిలిటీ సెంటర్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

రూ.1,200 కోట్ల (15 కోట్ల అమెరికన్ డాలర్ల) పెట్టుబడితో విమాన ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు శాఫ్రాన్ సిద్ధమైంది. ఈ నిర్ణయంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ నిన్న ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. ఏరోస్పేస్ రంగంలో హైదరాబాద్‌కు తిరుగులేదని ఈ నిర్ణయంతో మరోసారి రుజువైందన్నారు.

శాఫ్రాన్ సంస్థకు చెందిన అతిపెద్ద ఎమ్మార్వో కేంద్రం ఇదేనని, మన దేశంలో ఓ విదేశీ సంస్థ ఏర్పాటు చేస్తున్న తొలి ఇంజిన్ల నిర్వహణ కేంద్రం కూడా ఇదేనని తెలిపారు. దీని ద్వారా దాదాపు 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

వాణిజ్య విమానాల్లో ఉపయోగించే లీప్-1ఏ, లీప్-1బీ ఇంజిన్ల నిర్వహణకు ఏర్పాటు చేయనున్న శాఫ్రాన్ ఎమ్మార్వో కేంద్రంతో తెలంగాణలోని ఏవియేషన్ పరిశ్రమకు మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.

అమెరికాలో పత్తి సాగును పరిశీలించిన మంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్, జులై 7: పత్తి సాగులో ఆధునిక పద్ధతులు, అధిక సాంద్రత పత్తి సాగుపై అధ్యయనంలో భాగంగా అమెరికాలోని టెన్నెస్సీ రాష్ట్రం మెంఫిస్ నగరంలో 13 వేల ఎకరాలలో పత్తి సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులు రిచర్డ్ కెల్లీ, బ్రాడ్ విలియమ్స్‌తో నిరంజన్ రెడ్డి సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మంత్రి నిరంజన్ రెడ్డి వెంట ఎమ్మెల్యేలు రవీంద్ర నాయక్, డాక్టర్ మెతుకు ఆనంద్, పెద్ది సుదర్శన్ రెడ్డి, సీడ్స్ ఎండీ కేశవులు ఉన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్పాదకత పెంచే పత్తి వంగడాలు రావాలన్నారు. భారతీయ కమతాలకు తగిన యంత్రాలు రావాలి. ఈ దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశోధనలు వేగవంతం చేయాలని సూచించారు. అమెరికా వ్యవసాయ కమతాలు అతి పెద్దవి.. దీంతో పోల్చుకుంటే భారతీయ కమతాలు ఎంతో చిన్నవని తెలిపారు. చిన్న కమతాలకు సరిపోయేవిధంగా యాంత్రీకరణ జరిగితే రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.

అంతర్జాతీయ పోటీని తట్టుకోవాలంటే పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు పంట ఉత్పాదకతను పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నది. రోజుకు 52 నుండి 70 హెక్టార్లలో ఒకేసారి పత్తిని తీసే (సింగిల్ టైమ్ హార్వెస్టర్) ధర 1 మిలియన్ యూఎస్ డాలర్లు ఉన్నదని చెప్పారు. గత 200 ఏండ్ల నుంచి అమెరికా టెన్నెస్సీ రాష్ట్రంలో పత్తి ప్రధాన పంటగా ఉందన్నారు. కాలక్రమంలో పత్తి సాగులో విప్లవాత్మక మార్పులు సృష్టించారని పేర్కొన్నారు. టెన్నెస్సీ రాష్ట్రంలో ఏటా 5.5 లక్షల ఎకరాల నుండి 6.5 లక్షల ఎకరాలలో పత్తి సాగు జరుగుతుందన్నారు. ఏటా మిలియన్ బేళ్ల వరకూ ఉత్పత్తి అవుతుందన్నారు. నేషనల్ కాటన్ కౌన్సిల్ ఆఫ్ అమెరికాకు ఇది ప్రధాన కార్యలయంగా పనిచేస్తున్నదని మంత్రి పేర్కొన్నారు.

గుండెపోటుతో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మృతి

హైదరాబాద్, జులై 7: తెలంగాణ హైకోర్టులో గురువారం ఉదయం ఓ అడ్వకేట్ మృతి చెందారు. హైకోర్టు ప్రాంగణంలోని కోర్టు 14 ఎదుట గోవర్ధన్ రెడ్డి కళ్లెం అనే అడ్వకేట్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది, ఇతర న్యాయవాదులు.. ఆయనను హుటాహుటిన ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రమైన గుండెపోటు కారణంగా అప్పటికే గోవర్ధన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో హైకోర్టు కార్యకలాపాలను నిలిపివేశారు. గోవర్ధన్ రెడ్డి మృతిపట్ల పలువురు న్యాయవాదులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

'బూస్టర్ డోస్‌తో కొత్త వేరియంట్ల నుంచి రక్షణ'

న్యూఢిల్లీ, జులై 7: కరోనా నూతన వేరియంట్ల నుంచి రక్షణ కల్పిస్తూ మెరుగైన ఇమ్యూనిటీ కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ బూస్టర్ డోసు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కొవిడ్-19 సెకండ్ డోసు తీసుకున్న తర్వాత బూస్టర్ డోసు తీసుకునేందుకు వ్యవధిని ఆరు నెలలకు కేంద్రం తగ్గించిన నేపథ్యంలో ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ నిఖిల్ మోదీ బూస్టర్ డోసు ప్రాధాన్యతను వివరించారు.న్యూ వేరియంట్లను తట్టుకునేలా నూతన వ్యాక్సిన్లు వస్తున్నాయని వీటి ద్వారా కొత్త స్ట్రెయిన్లను దీటుగా నిలువరించగలిగే ఇమ్యూనిటీ పెంపొందుతుందని ఆయన చెబుతున్నారు. సెకండ్ డోసు, బూస్టర్ డోసు మధ్య వ్యవధిని 9 నెలల నుంచి 6 నెలలకు తగ్గించారని ఈ అవకాశం వినియోగించుకోవాలని డాక్టర్ మోదీ కోరారు.వ్యాక్సిన్‌తో పరిమిత ఇమ్యూనిటీ వస్తుందని, బూస్టర్ డోసుతో ఇమ్యూనిటీ మరింత పెరిగి ఇన్ఫెక్షన్‌ను నియంత్రిస్తుందని చెప్పారు. నూతన వేరియంట్ల నుంచి కూడా బూస్టర్ డోసులు మనకు రక్షణ కల్పిస్తాయని అన్నారు.

ఆషాఢ బోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు : మంత్రి తలసాని

హైదరాబాద్, జులై 7:ఆషాఢ బోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో ఓల్డ్ సిటీ బోనాల ఉత్సవాల నిర్వహణపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా కారణంగా రెండు సంవత్సరాల పాటు బోనాలు నిర్వహించుకోలేక పోయాం.

ఈ నెల 17 న సికింద్రాబాద్ మహంకాళి, 24 న ఓల్డ్ సిటీ బోనాలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.18 న మహంకాళి అమ్మవారి అంబారీ ఊరేగింపు, 25 న ఉమ్మడి దేవాలయాల అంబారీ ఊరేగింపు ఉంటుందన్నారు.

ప్రధాన దేవాలయాల వద్ద సాంస్కృతిక శాఖ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, చార్మినార్ వద్ద 500 మంది కళాకారులతో కళాప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవాలకు గతంలో కంటే భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.

ఇంటర్మీడియట్ సెకండియర్ ఇంగ్లీష్‌లో సిలబస్ మార్పు

హైదరాబాద్, జులై 7: తెలంగాణ ఇంటర్మీడియట్ సెకండియర్ ఇంగ్లీష్‌లో సిలబస్ మార్పు చేశారు. ఈ మేరకు కొత్త ఇంగ్లీష్ పుస్తకాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ, ఇంటర్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉమర్ జలీల్ మాట్లాడుతూ.. ఈ ఏడాది నుంచి కొత్త సిలబస్‌తో ఇంగ్లీష్ పుస్తకాలను ముద్రించామని తెలిపారు. ఈ కొత్త పుస్తకాలు త్వరలోనే మార్కెట్‌లోకి వస్తాయని చెప్పారు. ఫెయిలైన విద్యార్థులకు పాత సిలబస్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని జలీల్ స్పష్టం చేశారు.

పశువుల అక్రమ రవాణాపై నిఘా ఉంచండి : సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, జులై 7:బక్రీద్ పర్వదినం దృష్ట్యా హైదరాబాద్ నగరంలో పశువుల అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచాలని పోలీసులను నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆయా పోలీసు స్టేషన్లకు సంబంధించిన ఉన్నతాధికారులతో సీవీ ఆనంద్ ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

పశువులను అక్రమంగా రవాణా చేసినా, వ్యాపారం చేసినా.. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక వేళ పశువులను తరలించాల్సి వస్తే అందుకు సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా డ్రైవర్లు, వ్యాపారులు చూపించాలన్నారు. లేని పక్షంలో వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో శాంతి కమిటీలు ఏర్పాటు చేసి, దాంట్లో యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని సీవీ ఆనంద్ చెప్పారు. బక్రీద్, బోనాల పండుగల నేపథ్యంలో తెల్లవారుజామున 2 గంటల నుంచి 8 గంటల వరకు పోలీసులు నిఘా ఉంచి శాంతిభద్రతలను కాపాడాలన్నారు.

రి.నం: 2904/92 స్థాపితం: 26.06.1992

భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం వారి సౌజన్యం తో

సోమనాథ కళాపీఠం

సాహిత్య సాంస్కృతిక వేదిక

పాలకుర్తి - 506146, జనగామ జిల్లా, తెలంగాణ రాష్ట్రం

రజతోత్సవం

'జై బసవేశ్వరా' పద్యనాటక ప్రదర్శన - పురస్కార ప్రదానం

08 జూలై 2017 శనివారం

వేదిక: శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణం-పాలకుర్తి

సాహిత్యం సంగీతం

ఆహ్వానం

శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్

శ్రీ త్యాగరాయ గానసభ

సంయుక్త ఆధ్వర్యంలో

ప్రముఖ రచయిత

శ్రీ శ్రీష్టి శేషగిరి గారు

రచించిన

నేను కాలాన్ని

కవితా సంపుటి

ఆవిష్కరణ మహోత్సవం

తేది : 13-07-2022 బుధవారం సా॥ 6-00 గం॥లకు

వేదిక : శ్రీ త్యాగరాయ గానసభ, కళాసుబ్బారావు కళావేదిక, హైదరాబాద్

ముఖ్య అతిథి : డా॥ కె.వి.రమణాచారి గారు
తెలంగాణా ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు గారు
సంపాదకులు, నేటినిజం దినపత్రిక

విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్. జనార్దనమూర్తి గారు
అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ

ఆత్మీయ అతిథి : శ్రీ పాత్తూరి సుబ్బారావు గారు
సంపాదకులు, సాహితీ కిరణం

పుస్తక పరిచయం : డా॥ లలితవాణి గారు, ప్రముఖ విద్యావేత్త

శ్రీమతి కళా శారద, కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ | బండారుపల్లి రామచందర్ రావు, అధ్యక్షులు, మానస ఆర్ట్స్ | కోకా భవాని, కన్వీనర్, మానస ఆర్ట్స్ | రఘుశ్రీ, కార్యదర్శి, మానస ఆర్ట్స్, 9247108893

చరిత్రలో నేటినిజం



॥ కొత్తైను జేయున పథమున
దుష్టులుట గూడ మొప్పు లొయెప్పులలో
నిష్టంబుగ పాటించిన
పశ్చిమ బంగాలు జ్యోతి బసు"ను నుతింతున్॥

(జులై 8 జ్యోతిబసు జయంతి...)

-రాధశ్రీ

సెల్: 9494481210

స్టార్ట్‌అప్‌ల పని తీరులో తెలంగాణ టాప్, ఆంధ్ర ఎమర్జింగ్

(కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన 'స్టార్ట్‌అప్ ర్యాంకింగ్స్-2021' నివేదిక ఆధారంగా)

ప్రపంచ స్టార్ట్‌అప్ వ్యవస్థల్లో ఇండియా 3వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో ప్రథమ స్థానానికి చేరేందుకు అన్ని విధాలుగా కృషి జరుగుతున్నట్లు కేంద్ర పరిశ్రమల శాఖ ప్రకటించడం హర్షదాయకం. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల మంత్రిత్వ శాఖలోని 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి)' విభాగం తాజాగా విడుదల చేసిన స్టార్ట్‌అప్ ర్యాంకింగ్స్-2021 ఆధారంగా వివిధ రాష్ట్రాల్లో 2019 నుంచి జూలై 2021 వరకు స్టార్ట్‌అప్‌ల స్థాపన, పని తీరులను విశ్లేషణ చేసి అధ్యయన వివరాలను విడుదల చేసి, ఆయా రాష్ట్రాల ప్రతినిధులకు పురస్కారాలు అందజేశారు.

వర్గీకరణకు ఆధారమైన అంశాలు:

ఆరు మాసాలు చేసిన అధ్యయనంలో 13 భాషలకు చెందిన 7,200 లబ్దిదారులు అనుభవాలను క్రోడీకరించి వర్గీకరణ పూర్తి చేశారు. ఇనిస్టిట్యూషనల్ సపోర్ట్, పోస్టరింగ్ ఇన్నొవేషన్, మార్కెట్ అందుబాటు, ఇంకుబేషన్, ఫండింగ్ సపోర్ట్, మెంటార్‌షిప్ సపోర్ట్, కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ ఎనేబ్లర్స్ అనబడే 07 అంశాల ఆధారంగా ర్యాంకింగ్స్ ఇవ్వబడ్డాయి.

రాష్ట్రాల వర్గీకరణ:

దేశంలోని 24 రాష్ట్రాలు, 07 కేంద్రపాలిత ప్రాంతాల మధ్య స్టార్ట్‌అప్‌ల స్థాపన, నిర్వహణల్లో పోటీతత్వం పెంచడానికి ఈ ర్యాకింగ్‌లు ఇచ్చామని మంత్రిత్వశాఖ బాధ్యులు తెలియజేశారు. వివిధ రాష్ట్రాల స్టార్ట్‌అప్‌ల పని తీరు, స్థాపనలో చొరవలను పరిగణనలోకి తీసుకొని బెస్ట్ పెర్ఫార్మర్స్, టాప్ పెర్ఫార్మర్స్, లీడర్స్, ఆస్పైరింగ్ లీడర్స్, ఎమర్జింగ్ స్టార్ట్‌అప్స్ ఎకోసిస్టమ్స్ అనబడే 05 కెటగిరీలు వర్గీకరించారు. 'బెస్ట్ పెర్ఫార్మర్స్' వర్గంలో కర్నాటక, గుజరాత్, మేఘాలయా రాష్ట్రాలను గుర్తించారు. కేరళ, మహారాష్ట్ర, ఒడిసా, తెలంగాణ, జె అండ్ కె రాష్ట్రాలు 'టాప్ పెర్ఫార్మర్స్' వర్గంలో నిలిచాయి. 'లీడర్స్' వర్గంలో పంజాబ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, యూపీ, అండమాన్-నికోబార్, అరుణాచల్ ప్రదేశ్‌లు ఉన్నాయి. 'ఆస్పైరింగ్ లీడర్స్' వర్గంలో ఛత్తీస్‌ఘడ్,డిల్లీ, యంపీ, రాజస్థాన్, చండీఘర్, పుదుచ్చేరీ, నాగాలాంట్ చేర్చబడ్డాయి. 'ఎమర్జింగ్ స్టార్ట్‌అప్'ల వర్గంలో ఆంధ్రప్రదేశ్, బీహార్, మిజోరామ్, లడఖ్‌లు చేరాయి.

ప్రభుత్వ ప్రోత్సాహం:

75-ఏండ్ల స్వతంత్ర భారతం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' నిర్వహించుకుంటున్న వేళ స్టార్ట్‌అప్‌ల ద్వారా డిజిటల్ ఇండియా ప్రగతి రథాన్ని వేగంగా పయనింపజేయడానికి అనువైన మౌళిక వసతులను ప్రభుత్వం కల్పించడానికి ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్నదని మంత్రిత్వశాఖ బాధ్యులు తెలుపుతున్నారు. 2021లో భారత స్టార్ట్‌అప్‌లు 42 బిలియన్ డాలర్ల నిధులు ఖర్చు చేశారని, 2022 తొలి త్రైమాసికంలో ఇప్పటికే 11 బిలియన్ డాలర్ల నిధులు పెట్టుబడిగా పెట్టారని తెలుస్తున్నది. స్టార్ట్‌అప్‌ల్లో అధికంగా సాఫ్ట్‌వేర్ సంస్థలు ఉండడం విశేషంగా చెప్పవచ్చు. స్టార్ట్‌అప్‌ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం ఫండ్ టి ఫండ్స్, సీడ్ ఫండ్ స్కీమ్, ఆదాయ పన్ను రాయితీలను కల్పిస్తున్నట్లు వివరించబడింది.

రాబోయే 5-ఏండ్లలో ఈ-వాణిజ్యాన్ని (ఈ-కామర్స్) ప్రోత్సహించడానికి 'ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓయన్‌డిసి)' పథకాన్ని తీసుకువస్తున్నది. ఒకే కంపెనీ 100 బిలియన్లు లేదా ట్రిలియన్ డాలర్ల పని తీరును ప్రదర్శించడం కన్న బిలియన్ డాలర్ల 1000 కంపెనీలు స్థాపించడం, ప్రోత్సహించడం మేలనే భావనతో ఓయన్‌డిసి కృషి చేస్తుందని తెలుస్తున్నది. స్టార్ట్‌అప్‌ల స్థాపనతో దేశవ్యాప్తంగా లక్షల ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కల్పించబడుటయే కాకుండా దేశ ఆర్థిక పరిపుష్టికి, విదేశీమారక నిధుల పెరుగుదలకు దోహదపడతాయని గమనించాలి. పారిశ్రామికాభివృద్ధికి స్టార్ట్‌అప్‌లు ఊతం ఇవ్వాలని, డిజిటల్ యుగంలో ఆకాశమంత అవకాశాలను అందిపుచ్చుకొని, ప్రపంచ దేశాల్లో ఇండియా భవ్యంగా వెలుగొందాలని ఆశిద్దాం, ఆ దిశగా వడివడిగా అడుగులు వేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

న్యాయ శాస్త్ర పరిపాలన శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..!

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.



సంగారెడ్డి, జూలై 07 (నేటి నిజం ప్రతినిధి) 2022-23 సంవత్సరానికి గాను మూడు సంవత్సరాల న్యాయ శాస్త్ర పరిపాలనలో శిక్షణకు షెడ్యూల్ కులాలకు చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన షెడ్యూల్ కులాలకు చెందిన అభ్యర్థుల కోసం 8 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇట్టి శిక్షణకు (ఉమ్మడి మెదక్ జిల్లా) సంగారెడ్డి ,మెదక్ ,సిద్దిపేట జిల్లాలకు చెందిన షెడ్యూల్ కులాల న్యాయ శాస్త్ర పట్టభద్రులందరూ అర్హులని తెలిపారు.

అభ్యర్థులు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులై ఉండాలన్నారు. సంవత్సరాదాయం రెండు లక్షలకు మించరాదని, 1.4.2022 తరువాత మీ సేవ నుండి పొందిన ధ్రువీకరణ ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 3 సంవత్సరాల న్యాయ శాస్త్ర పరిపాలన యందు స్టైపంతో కూడిన శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు.

అర్హులైన అభ్యర్థులు ఈనెల 30 లోపు స్టబిబిజూ://ఏవశ్రీజీనిణజీనిజీ వజూజీబబ.ఇణణ.ణనీల.తిని వెబ్సైట్లో దరఖాస్తు చేసుకుని, అట్టి దరఖాస్తులను సంగారెడ్డి కలెక్టరేట్ కాంప్లెక్స్ లో గల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

స్వదేశీ సాంకేతికత పరిజ్ఞానం తో ఈ-రిక్షాల కోసం ఐఐటీ ఖరగ్‌పూర్ అభివృద్ధి

న్యూఢిల్లీ, జులై 7: విద్యుత్ వాహనాల కోసం వినియోగిస్తున్న ఉపకరణాల్లో 90% ఉపకరణాలు ప్రస్తుతం విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి. విదేశాల నుంచి దిగుమతి అవుతున్న మోటార్/కంట్రోలర్/ కన్వర్టర్/బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్/ఛార్జర్ లాంటి ఉపకరణాలు దేశ పర్యావరణ పరిస్థితులు, రహదారులు, ట్రాఫిక్ పరిస్థితులకు అనుకూలంగా లేవు. దీనిని దృష్టిలో ఉంచుకుని దేశంలో దేశ పరిస్థితులకు అనుగుణంగా ఉపకరణాలను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించింది. దీనిలో భాగంగా దేశంలో వినియోగంలో ఉన్న 80% పైగా వాహనాలకు అవసరమైన 2 డబ్ల్యు/ 3 డబ్ల్యు ఉత్పత్తికి అవసరమైన సాంకేతికత పరిజ్ఞానం అభివృద్ధి చేయబడింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఈ- రిక్షాలకు అవసరమైన బి ఎల్ డి సి మోటార్ మరియు స్మార్ట్ కంట్రోలర్ ను ఐఐటీ ఖరగ్‌పూర్ అభివృద్ధి చేసింది. స్వదేశీ పరిజ్ఞానంతో ఐఐటీ ఖరగ్‌పూర్ అభివృద్ధి చేసిన మోటార్ మరియు స్మార్ట్ కంట్రోలర్ సమర్ధంగా పనిచేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా సర్టిఫికెట్ కలిగి ఉంటుంది. మోటార్ మరియు స్మార్ట్ కంట్రోలర్ వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభించేందుకు నిన్న జరిగిన కార్యక్రమంలో మెస్సర్స్ బ్రష్లెస్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు సాంకేతికత పరిజ్ఞానం బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఆల్కేష్ కుమార్ శర్మ, అదనపు కార్యదర్శి డాక్టర్ జైదీప్ కుమార్ మిశ్రా, మంత్రిత్వ శాఖ ఎలక్ట్రానిక్స్ పరిశోధన అభివృద్ధి గ్రూప్ కోఆర్డినేటర్ శ్రీమతి సునీతా వర్మ, ఐఐటీ ఖరగ్‌పూర్ కి చెందిన డాక్టర్ సోమనాథ్ సేన్‌గుప్తా, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సైంటిస్ట్ డి శ్రీ ఓం క్రిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. గుజరాత్ లోని గాంధీనగర్ లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా సాంకేతిక పరిజ్ఞానం బదిలీ కార్యక్రమం ఏర్పాటయింది.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది : సీఎం జగన్

అమరావతి, జులై 7: ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ప్రకృతి వ్యవసాయం ఈరోజుల్లో శ్రేయస్కరమని సీఎం జగన్ అన్నారు. మధ్యాహ్నం పులివెందులలో ఏపీకార్ల్ వద్ద న్యూటెక్ బయోసైన్సెస్‌కు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ? ఆహార ఉత్పత్తుల్లో రసాయనాలను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచాలని.. వ్యవసాయం శాస్త్రవేత్తలు గ్రామాలపై దృష్టి సారించాలని సూచించారు.

రసాయనాలతో కూడిన ఆహారం వల్ల ఎన్నో రకాల క్యాన్సర్లు వస్తున్నాయన్నారు. ఆహార ఉత్పత్తుల్లో రసాయనాలను తగ్గించాలన్నారు. ఏపీలో ఆరు లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామాలపై మరింత దృష్టిసారించాలన్నారు. గ్రామస్థాయి నుంచి శిక్షణ అవసరమన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. ఆర్బీకేల ద్వారా అవసరమైన శిక్షణ అందిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అంతర్జాతీయ సంస్థలతో మన ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. రైతుల పెట్టుబడి వ్యయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తరపున పలు చర్యలు చేపడుతున్నామన్నారు.

వారణాసిలో శిక్షా సమాగాన్ని ప్రారంభించనున్న ప్రధాని

న్యూఢిల్లీ, జులై 7: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రేపు వారణాసిలో మూడు రోజుల అఖిల భారతీయ శిక్షా సమాగాన్ని ప్రారంభించనున్నారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మరియు బనారస్ హిందూ యూనివర్శిటీతో కలిసి విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించే ఈ మూడు రోజుల సెమినార్‌లలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాల నుండి 300 మంది వైస్ ఛాన్సలర్లు మరియు డైరెక్టర్లు, విద్యావేత్తలు, విధాన రూపకర్తలు మరియు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు. గత రెండేళ్లలో అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన తర్వాత జాతీయ విద్యా విధానం 2020 అమలును దేశవ్యాప్తంగా మరింత ముందుకు తీసుకెళ్లనున్నారు. ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీమతి ఆనందీబెన్ పటేల్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ కూడా సమావేశానికి హాజరుకానున్నారు.

జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయడంలో వ్యూహాలు, విజయగాథలు మరియు ఉత్తమ అభ్యాసాలపై చర్చించడానికి అలాగే ఆలోచనలను పంచుకోవడానికి ప్రముఖ భారతీయ ఉన్నత విద్యా సంస్థలకు (హెచ్ఈఐలు) ఈ సమ్మిట్ వేదికను అందిస్తుంది. అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్, మల్టిపుల్ ఎంట్రీ ఎగ్జిట్, బహుళ క్రమశిక్షణ మరియు ఉన్నత విద్యలో ఫ్లెక్సిబిలిటీ వంటి అనేక విధాన కార్యక్రమాలలో ఆన్‌లైన్ మరియు ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్‌ను పెంచడానికి ఉద్దేశించిన నిబంధనలు, జాతీయ కరికులం ఫ్రేమ్‌వర్క్‌ను మరింతగా ప్రపంచ ప్రమాణాలతో సమకాలీకరించడానికి, బహుళ భాషలను ప్రోత్సహించడానికి మరియు భారతీయ నాలెడ్జ్ సిస్టమ్స్ మరియు విద్యా పాఠ్యాంశాల్లో ఒక భాగంగా చేయడం, నైపుణ్య విద్యను ప్రధాన స్రవంతి చేయడం, జీవితకాల అభ్యాసాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలను యూజీఎసీ,ఏఐసీటీఈతో పాటు మంత్రిత్వ శాఖ తీసుకువచ్చింది. అనేక విశ్వవిద్యాలయాలు ఇప్పటికే సంస్కరణలను ప్రారంభించాయి. అలాగే ఈ మార్పులను స్వీకరించడానికి మరియు అమలు చేయడానికి ఇంకా చాలా మంది ఆసక్తితో ఉన్నారు. దేశంలోని ఉన్నత విద్యా పర్యావరణ వ్యవస్థ కేంద్రం, రాష్ట్రాలు మరియు ప్రైవేట్ సంస్థలలో విస్తరించి ఉన్నందున పాలసీ అమలునమరింత ముందుకు తీసుకెళ్లడానికి విస్తృతమైన సంప్రదింపులు అవసరం. ప్రాంతీయ, జాతీయ స్థాయిలో ఈ సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోంది. గత నెలలో హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగిన ముఖ్య కార్యదర్శుల సెమినార్‌లో గౌరవనీయులైన ప్రధాన మంత్రి ప్రసంగించారు, ఈ అంశంపై రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకున్నాయి. ఈ విషయంలో సంప్రదింపుల పరంపరలో వారణాసి శిక్షా సమాగం తర్వాతి స్థానంలో ఉంది.

జులై 7 నుండి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే అనేక సెషన్‌లలో మల్టీడిసిప్లినరీ మరియు హోలిస్టిక్ ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంప్లాయబిలిటీ, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్, ఇంటర్నేషనల్ ఆఫ్ ఎడ్యుకేషన్, డిజిటల్ ఎంపవర్‌మెంట్ మరియు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, రీసెర్చ్, ఇన్నోవేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్వాలిటీ, ర్యాంకింగ్ మరియు అక్రిడిటేషన్, ఈక్విటబుల్ అండ్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. భవిష్యత్తు కార్యక్రమాలకు రోడ్‌మ్యాప్ మరియు అమలు వ్యూహాలను అందించడం, జ్ఞాన మార్పిడిని పెంపొందించడం, ఇంటర్ డిసిప్లినరీ చర్చల ద్వారా నెట్‌వర్క్‌లను నిర్మించడం మరియు విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించడం మరియు పరిష్కారాలను వివరించడం వంటి అంశాలకు ఈ సదస్సు ఆలోచనాత్మక చర్చలకు వేదికను అందిస్తుంది. అఖిల భారతీయ శిక్షా సమాగం ముఖ్యాంశం ఉన్నత విద్యపై వారణాసి డిక్లరేషన్‌ను స్వీకరించడం, ఇది భారతదేశ విస్తృత దృష్టిని మరియు ఉన్నత విద్యా వ్యవస్థ యొక్క లక్ష్యాలను సాధించడంలో సహాయపడే నూతన నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

ప్రారంభమైన మైగవ్ గుజరాత్- 18వ మైగవ్ స్టేట్ ఇన్‌స్టెన్స్

న్యూఢిల్లీ, జులై 7: వర్షపు నీటిని ఆదా చేయడం మరియు నీటి పొదుపు చిట్కాలను పంచుకోవడంపై చర్చా వేదిక. ఈ-గవర్నెన్స్ ద్వారా ఈజ్ ఆఫ్ లివింగ్ పై చర్చా వేదిక. స్వచ్ఛతా అభియాన్‌పై పోల్. మైగవ్ గుజరాత్ ప్లాట్‌ఫారమ్ 6.67 కోట్ల మంది గుజరాతీలకు దేశ నిర్మాణానికి మరింత సహకారం అందించడానికి అవకాశం ఇస్తుంది.

ప్రభుత్వాన్ని సామాన్యులకు మరింత చేరువ చేయాలనే ఆలోచనతో 26 జూలై 2014న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అతిపెద్ద పౌర వేదిక అయిన మైగవ్‌ను ప్రారంభించారు. మైగవ్ పౌరుల ఆలోచనలు మరియు సూచనలను అందించడానికి మరియు భాగస్వామ్య పాలనను వాస్తవంగా చేయడానికి అనుమతించే వేదికగా అభివృద్ధి చెందింది.

నేడు మైగవ్ ప్లాట్‌ఫారమ్ -మైగవ్‌సాథీస్‌లో 2.5 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులు ఉన్నారు. వీరు వివిధ విధాన సమస్యలపై ఆలోచనలు మరియు సూచనలను చురుకుగా పంచుకుంటారు మరియు ప్రభుత్వ పథకాలు మరియు కార్యక్రమాలకు సంబంధించిన క్విజ్ పోటీలు, హ్యాకథాన్‌లు, పోటీలు వంటి బహుళ కార్యకలాపాలలో కూడా పాల్గొంటారు.

మైగవ్ భారతీయ యువతలో జనాదరణ పొందిన దాదాపు అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో కూడా ఉంది. ముఖ్యంగా మన దేశంలోని సుదూర మూలల నుండి వారు కోవిడ్ సమయంలో కీలక పాత్ర పోషించారు. సరైన మరియు సమయానుకూల సమాచారాన్ని వ్యాప్తి చేయడం ద్వారా మైగవ్.ఇన్‌కి మద్దతు ఇచ్చారు.

మన స్వదేశీ చాట్‌బాట్, మైగవ్ హెల్ప్‌డెస్క్, యువకులు మరియు పెద్దలు అనే తేడా లేకుండా చాలా ప్రజాదరణ పొందింది. కొవిన్ మరియు ఇటీవల డిజిలాకర్ యాప్‌తో సహా అనేక ప్రభుత్వ సేవలతో అనుసంధానించబడింది. కొద్దిరోజుల క్రితం ప్రధాని చెప్పినట్లు "సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా డిజిటల్ ఇండియా ప్రజలను శక్తివంతం చేసింది."

2023 మార్చి నాటికి పూర్తి కానున్న పూణే-సతారా జాతీయ రహదారి (ఎన్ హెచ్-4)లో ఖంబత్కి ఘాట్ వద్ద నిర్మిస్తున్న కొత్త 6-లేన్ సొరంగ మార్గం నిర్మాణం

న్యూఢిల్లీ, జులై 7: పూణే-సతారా హైవేస్‌లో (ఔఊ-4) ఖంబత్కీ ఘాట్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న 6-లేన్ సొరంగ మార్గం నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఒక్కొక్కటి 3 లేన్‌లతో నిర్మిస్తున్న జంట సొరంగం నిర్మాణం పూర్తి స్థాయిలో ఉందని మంత్రి తెలిపారు. సొరంగ మార్గం వివరాలను శ్రీ గడ్కరీ ట్వీట్ లో వివరించారు. .

.సతారా-పూణే మార్గంలో ప్రస్తుతం 'ఎస్' ఆకారంలో ఉన్న మలుపు నిర్మాణం త్వరలో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. దీని నిర్మాణం పూర్తయితే ప్రమాదాల సంఖ్య గణనీయంగాతగ్గుతుందని ఆయన అన్నారు. 6.43 కి.మీ పొడవున్న ఈ ప్రాజెక్టును 926 కోట్ల రూపాయల మూలధన ఖర్చు అంచనాలతో చేపట్టామని అన్నారు. మార్చి 2023 నాటికి నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో మౌలిక సదుపాయాలు గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చెందుతున్నాయని శ్రీ గడ్కరీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. 'అనుసంధానం ద్వారా అభివృద్ధి' అంశానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం కార్యక్రమాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. నవ భారతదేశానికి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన అన్నారు.

సొరంగ మార్గం రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తుందని శ్రీ గడ్కరీ వివరించారు. ప్రయాణ సమయం, ఖర్చు తగ్గించడం ద్వారా ప్రయాణికులకు సొరంగ మార్గం ప్రత్యక్ష ప్రయోజనాలను అందిస్తుందని శ్రీ గడ్కరీ చెప్పారు. పూణే-సతారా మరియు సతారా - పూణేలో ఖంబటాకీ ఘాట్‌లో సగటు ప్రయాణ సమయం వరుసగా 45 నిమిషాలు మరియు 10-15 నిమిషాలుగా ఉందని మంత్రి చెప్పారు. ఈ సొరంగం పూర్తయితే, సగటు ప్రయాణ సమయం సగటున దాదాపు 5-10 నిమిషాలకు తగ్గుతుంది.

విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలి : స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నిజామాబాద్, జులై 7: బాన్సువాడ పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం ఉదయం వండిన అల్పాహారాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి స్పీకర్ అల్పాహారం తిన్నారు. రుచికరమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌లోని ఆహార పదార్థాలను, సరుకులను పరిశీలించారు. బియ్యం, పప్పులు, ఇతర సరుకులు, దినుసులు, కూరగాయలు ఎప్పటికప్పుడు తాజాగా తెప్పించుకోవాలని స్పీకర్ హాస్టల్ వార్డెన్‌కు సూచించారు. కల్తీ, డేట్ ముగిసిన, నిల్వ ఉన్న పదార్థాలను కొనుగోలు చేసినా, తెప్పించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ హెచ్చరించారు.

జులై 8న ఒకటో "అరుణ్ జెట్ లీ స్మారక ఉపన్యాసం" కార్యక్రమానికి హాజరు కానున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జులై 7: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022వ సంవత్సరం జులై 8వ తేదీ నాడు సాయంత్రం 6:30 గంటల కు న్యూ ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగే ఒకటో "అరుణ్ జెట్ లీ స్మారక ఉపన్యాసం" (ఎజెఎమ్ఎల్) కార్యక్రమం లో పాలుపంచుకోనున్నారు. ఇదే కార్యక్రమం లో ప్రధాన మంత్రి ప్రసంగిస్తారు కూడాను. ఈ ఒకటో ఎజెఎమ్ఎల్ లో ప్రధానోపన్యాసాన్ని "గ్రోథ్ థ్రూ ఇన్ క్లూసివిటీ, ఇన్ క్లూసివిటీ థ్రూ గ్రోథ్" అంశం పై సింగపూర్ ప్రభుత్వం లో సీనియర్ మంత్రి అయిన శ్రీ ధర్మన్ షణ్ముగరత్నమ్ ఇస్తారు. ఈ ఉపన్యాసం ముగిసిన తరువాత ఒఇసిడి సెక్రట్రి- జనరల్ శ్రీ మథియాస్ కోర్ మన్, కొలంబియా యూనివర్సిటి ప్రొఫెసర్ శ్రీ అరవింద్ పన్ గఢియా ల ఆధ్వర్యం లో ఒక మండలి చర్చ కార్యక్రమం ఉంటుంది. దేశ ప్రజల కు శ్రీ అరుణ్ జెట్ లీ అందించినటువంటి అమూల్యమైన తోడ్పాటు కు గుర్తింపు గా ఒకటో 'అరుణ్ జెట్ లీ స్మారకోపన్యాసాన్ని' ఆర్థిక మంత్రిత్వ శాఖ లోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఏర్పాటు చేసింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగనున్న 'కౌటిల్య ఇకానామిక్ కాన్ క్లేవ్' లో పాల్గొనే ప్రతినిధుల తో కూడా భేటీ అవుతారు. ప్రధాన మంత్రి కలుసుకొనే ప్రముఖ ఆర్థికవేత్తల లో జాన్ హాప్ కిన్స్ యూనివర్సిటీ కి చెందిన శ్రీ యాన్ క్రూగర్ గారు; లండన్ స్కూల్ ఆఫ్ ఇకానామిక్స్ కు చెందిన శ్రీ నికోలస్ స్టర్న్; హార్వర్డ్ కెనెడీ స్కూల్ కు చెందిన శ్రీ రాబర్ట్ లారెన్స్; ఐఎమ్ఎఫ్ పూర్వ తాత్కాలిక మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జాన్ లిప్ స్కీ; ప్రపంచ బ్యాంకు తరపు న భారతదేశాని కి కంట్రీ డైరెక్టర్ శ్రీ జునైద్ అహమద్ తదితరులు ఉన్నారు. ఈ కెఇసి ని ఆర్థిక మంత్రిత్వ శాఖ అందించే సమర్థన తో ఇన్స్ టిట్యూట్ ఆఫ్ ఇకానామిక్ గ్రోథ్ నిర్వహిస్తున్నది.

రింపాక్ హార్బర్ ఫేజ్‌లో ఇండియన్ నేవీ ఐఎన్ఎస్ సత్పురా పీ8ఐఎల్‌ఆర్ పాల్గొంటాయి

న్యూఢిల్లీ, జులై 7: భారత నౌకాదళానికి చెందిన స్వదేశీ ఫ్రిగేట్ఐఎన్ఎస్ సత్పురా పీ8ఐఎల్ఆర్ఎంఆర్ఏఎస్డబ్ల్యూ విమానం హవాయిలోని పెరల్ హార్బర్‌లో అతిపెద్ద బహుపాక్షిక నౌకాదళ కసరత్తులలో ఒకటైన రిమ్ ఆఫ్ ది పసిఫిక్ ఎక్సర్సైజుల్లో పాల్గొంటున్నాయి, దీనిని ఆర్ఐఎంపీఏసీ అని కూడా పిలుస్తారు. సాత్పురా 27 జూన్ 22న హవాయికి చేరుకోగా, పీ8ఐవిమానం 02 జూలై 22న చేరుకుంది. ఈ కసరత్తు నౌకాశ్రయ దశలో బహుళ సింపోజియంలు, వ్యాయామ ప్రణాళిక చర్చలు క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగింది. సిబ్బంది చారిత్రాత్మక మ్యూజియం షిప్ యూఎస్ఎస్ మిస్సౌరీని కూడా సందర్శించారు. యూఎస్ఎస్ అరిజోనా మెమోరియల్ వద్ద రెండవ ప్రపంచ యుద్ధంలో అత్యున్నత త్యాగం చేసిన సైనికులకు నివాళు లర్పించారు. ఐఎన్ఎస్ సత్పురా ఒక పీ8ఐసముద్ర గస్తీ విమానం ఈ కసరత్తులో పాల్గొంటున్నాయి, ఇది స్నేహపూర్వక విదేశీ దేశాల నావికాదళాల మధ్య పరస్పర చర్య సమ్మకాన్ని పెంపొందించే లక్ష్యంతో ఆరు వారాల పాటు తీవ్రమైన కార్యకలాపాలు శిక్షణలను ఉంటాయి. 28 దేశాలు, 38 యుద్ధనౌకలు, 09 భూ బలగాలు, 31 మానవ రహిత వ్యవస్థలు, 170 విమానాలు 25,000 మందికి పైగా సిబ్బంది బహుమితీయ కసరత్తులో పాల్గొంటున్నాయి. సముద్ర దశ 12 జూలై 22న ప్రారంభమవుతుంది 04 ఆగస్టు 22న ముగింపు వేడుకతో ముగుస్తుంది. భారత నౌకాదళానికి చెందిన పీ8ఐఎల్ఆర్ఎంఆర్ఏఎస్డబ్ల్యూ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సముద్ర కసరత్తు అయిన ద్వైవార్షిక రిమ్ ఆఫ్ పస

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ అన్బురాజన్

కడప,జులై 7: తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ లో అక్కడి పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసిన విషయమై వాట్సాప్ తదితర సోషల్ మీడియాలో అవాస్తవాలను, వదంతులను ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కే.కే.ఎన్ అన్బురాజన్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా సున్నితమైన అంశాలలో సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేసే వారిపై, షేర్ చేసే వారిపై, ఆయా గ్రూప్ అడ్మిన్లపై నిఘా ఉంచామని ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. ఫేక్ పోస్టులను ప్రజలు నమ్మవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సాంప్రదాయ ప్రాంతీయ థియేటర్ యొక్క 5 నాటకాల సిరీస్ ముగింపు వేడుక

న్యూఢిల్లీ, జులై 7: నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా నేడు హైదరాబాద్‌లోని శ్రీ వినాయక నాట్యమండలి సురభి థియేటర్ ద్వారా సాంప్రదాయ ప్రాంతీయ థియేటర్ యొక్క 5 నాటకాల ముగింపు వేడుకను ఘనంగా జరుపుకుంది. ఐదు నాటకాలలో మాయాబజార్, భక్త ప్రహ్లాద, పాతాళ భైరవి, యశోద కృష్ణ మరియు శ్రీనివాస కార్యక్రమానికి ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఐజిఎన్‌సిఎ సభ్య కార్యదర్శి డాక్టర్ సచ్చిదానంద జోషి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సురభి నాటక మండలి దక్షిణ భారతదేశంలోని గొప్ప సంస్కృతిని దిల్లీకి పరిచయం చేసిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలలు కన్న 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్'ను కూడా నెరవేరుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

"భారతదేశం స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాలు పూర్తిచేసుకునే 2022 ఆగస్టు 15 రోజున, ప్రతి ఇంట్లో మనమందరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేద్దాం" అని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు.

ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సాంప్రదాయ ప్రాంతీయ థియేటర్‌ను ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి కోరారు.

"భారత్ స్వాతంత్ర్యం పొంది ఈ సంవత్సరం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోంది, దేశం అమృత మహోత్సవాలను జరుపుకుంటోంది, కాబట్టి మనం మన గొప్ప సంస్కృతిని దేశానికి మరియు ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉంది" అని కూడా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ క్రింద ఒక ముఖ్యమైన సాంస్కృతిక సంస్థ. వివిధ కార్యక్రమాలు మరియు పథకాలతో ఎన్ఎస్‌డీ ఇప్పుడు భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో ఉంది. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ భారతదేశం యొక్క 75వ స్వాతంత్ర్య సంవత్సరాన్ని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌గా జరుపుకుంటోంది. దాని వినూత్న ఆలోచనలు మరియు కార్యక్రమాలతో ఈ వేడుకలో పాల్గొంటుంది, ఇది చాలా మంది స్వాతంత్ర్య సమరయోధుల విజయాలను గుర్తించడమే కాకుండా, భారతదేశం గురించి గర్వపడేలా భారతీయులను ప్రేరేపిస్తుంది.

గ్యాస్ ధరల పెంపుపై నిరసనలు.. రాజీవ్ రహదారిపై రాస్తారోకో..

కరీంనగర్ , జులై 7: (నేటినిజం ప్రతినిధి): గ్యాస్ సిలిండర్ ధరల పెంపును నిరసిస్తూ గులాబీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కమాన్ చౌరస్తా వద్ద గల రాజీవ్ రహదారిపై తెరాస శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ తీరు, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిదనాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ 2014లో ఎన్డీఏ కేంద్రంలో అధికారం లోకి వచ్చిన సమయంలో 470 రూపాయలున్న గ్యాస్ ధర ప్రస్తుతం 1105 రూపాయలకు చేరుకుందన్నారు. పెట్రో ఉత్పత్తులతో పాటు గ్యాస్ ధరల పెంప వల్ల సామాన్యులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల జీవితాల్లో వెలుగులుండేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీతో దేశాభివృద్ధి ఓ బూటకం : మంత్రి కొప్పుల

ఖమ్మం, జులై 7: (నేటినిజం ప్రతినిధి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి చేస్తున్నామని ప్రజలను నమ్మబలకడం ఓ బూటకమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను రూ. 50కి మరోసారి పెంచడాన్ని నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో సిలిండర్లతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల హాజరై మాట్లాడుతూ వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు నిత్యావసర సరుకుల ధరలను రోజు రోజుకు పెంచుతూ సామాన్యుల నడ్డి విరిచేలా కేంద్రం వ్యవహరిస్తుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ హయాంలో 60 ఏళ్లలో చేసిన అప్పులను బీజేపీ పాలనలో 8 ఏళ్లలో చేశారని మండిపడ్డారు. పేదల సంక్షేమం కోసం పాటు పడుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్న బీజేపీ ధరల పెంపుతో వారిని నట్టేలా ముంచేలా పాలన సాగిస్తుందన్నారు.

దేశంలో ఏ ప్రభుత్వంలోనూ ఇన్నిసార్లు ధరలను పెంచిన దాఖలాలు లేవని, దేశాన్ని పాలించడంలో ప్రధాని మోడీ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పద్మజ, పాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకటరెడ్డి, సర్పంచ్ లు బద్దం సుజాత, పీ.జితేందర్ రావుతోపాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీ-సీలు, తెరాస పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, జులై 7: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3లో పెను ప్రమాదం తప్పింది. అదుపుతప్పిన కారు.. ఒక్కసారిగా డివైడర్‌పైకి దూసుకెళ్లి.. డివైడర్‌పై ఉన్న ఎలక్ట్రిక్ పవర్ బాక్స్‌ను బలంగా ఢీకొంది. ఈ ఘటనలో కారులోని ఇద్దరు ప్రయాణికులకు గాయాలయ్యాయి. ప్రమాదంలో కారులో చిక్కుకున్న వారిని స్థానికులు బయటకు తీశారు.

మణిపూర్ మహిళా వ్యాపారుల కోసం సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన జాతీయ మహిళా కమిషన్

న్యూఢిల్లీ, జులై 7: మహిళా వ్యాపారుల సమగ్ర అభివృద్ధికి, వారికి మరిన్ని వ్యవస్థాపక అవకాశాలను కల్పించడం కోసం రాష్ట్ర మహిళా కమిషన్ సహకారంతో మణిపూర్ మహిళా వ్యాపారుల కోసం జాతీయ మహిళా కమిషన్ ఒక రోజు సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యకక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి హీఖం డింగో సింగ్, జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ పాల్గొన్నారు.

మహిళలు పెద్ద సంఖ్యలో స్టాళ్ళను నిర్వహించే మణిపూర్‌లోని ఇమా కీథెల్ ఆసియాలోనే అతి పెద్ద మహిళా మార్కెట్‌గా ప్రసిద్ధికెక్కింది. ఈశాన్య రాష్ట్రాలలో కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అనుగుణంగా మూడు ఇమా కీథెళ్ళకు చెందిన మహిళా వ్యాపారుల కోసం జాతీయ మహిళా కార్యక్రమం వారి జీవనోపాధి, సామాజిక భద్రతను, మొత్తంగా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఈ ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ బీరేన్ సింగ్ ఇందులో పాల్గొన్న మహిళలను ప్రోత్సహించారు.

మహిళా సాధికారత కోసం జాతీయ మహిళా కమిషన్ నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. నేటి వరకూ ఏడు ఇమా మార్కెట్ల నిర్మాణం జరిగిందని, త్వరలోనే మరిన్ని మార్కెట్ల నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు మణిపూర్‌లోని అన్ని రంగాలలోనూ భాగస్వాములుగా ఉండడమే కాక తాము దేనినైనా, ఏదైనా చేసుకోగలమని రుజువు చేసుకున్నారని జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ రేఖా శర్మ చెప్పారు. ఇ-మార్కెట్లలో కూడా మణిపూర్ మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించాలని తాము కోరుకుంటామని ఆమె అన్నారు.

మహిళలు తమను తాము మణిపూర్‌కు పరిమితం చేసుకోకూడదని, ప్రపంచం మారుతోందని, ప్రపంచంలో ఏ మైలుకైనా తమ ఉత్పత్తులు చేరుకునేలా చేసేందుకు మహిళలు సాంకేతిక పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మేం వారు ఎగరడానికి రెక్కలను ఇవ్వడమే కాక, ఈ ఉత్పత్తుల గురించి ప్రపంచం తెలుసుకునేలా ఇ-కామర్స్, ఇతర సాంకేతికతలలో శిక్షణ ఇస్తామని రేఖా శర్మ వివరించారు.

వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులనే కాక, ఇ- కామర్స్, బ్యాంకింగ్, పన్ను చట్టాలు తదితర ముఖ్య అంశాల గురించి మహిళలకు చెప్పి, బోధించేందుకు బ్యాంకింగ్ రంగానికి చెందిన వారిని రిసోర్స్ పర్సన్లుగా కమిషన్ ఆహ్వానించింది.

ఈ శిక్షణా కార్యక్రమం మూడు సాంకేతిక సెషన్లుగా విభజించారు. తొలి సెషన్ - సంబంధిత బ్యాంకింగ్ పథకాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్‌ను ఉపయోగించడం ఎలా అన్నదానిపై కాగా, రెండవ సెషన్ - పన్ను చట్టాలు/ జిఎస్టీ చట్టాలు, పన్ను వర్తింపు అన్న అంశం కాగా, మూడవ సెషన్ ఇ- కామర్స్ డెమాన్‌స్ట్రేషన్ అన్న అంశంపై నిర్వహించారు.

రక్షణమంత్రి శ్రీ రాజ్ నాథ్‌సింగ్‌ను న్యూఢిల్లీలో కలిసిన ఫ్రెంచ్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ తయారీ సంస్థ శాఫ్రాన్ గ్రూప్ సి.ఇ.ఒ

న్యూఢిల్లీ, జులై 7: మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్ కి అనుగుణంగా సహ అభివృద్ధి, సహ ఉత్పత్తి ప్రాజెక్టులను మరిన్ని ఏర్పాటు చేయాల్సిందిగా శాఫ్రాన్‌ను ఆహ్వానించిన రక్షణమంత్రి.

ఫ్రెంచ్ కంపెనీ శాఫ్రాన్ గ్రూప్ సిఇఒ ఒలివియర్ ఆండ్రిస్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధిబృందం 2022 జూలై 5 న న్యూఢిల్లీలో రక్షణ మంత్రిరాజ్‌నాథ్ సింగ్ ను కలసింది. శాఫ్రాన్ సివిల్, ఫైటర్ జెట్ ఇంజన్లకు సంబంధించి ఒరిజినల్ పరికరాలు తయారు చేసే సంస్థలలో ఒకటి.

రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో శాఫ్రాన్ సిఇఒ, తమ కంపెనీ ప్రణాళికల గురించి, భారతదేశంలో ఏర్పాటు చేయనున్న మెయింటినెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (ఎం.ఆర్.ఒ) సదుపాయం గురించి వివరించారు. భారత్, విదేశీ వాణిజ్య విమానయాన సంస్థలు ఉపయోగించే లీప్ -1ఎ, లీప్-1బి విమానాల ఇంజన్ల ఓవర్ హాల్ సదుపాయాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తారు. ఎం.ఆర్.ఓ సదుపాయాన్ని హైదరాబాద్‌లో 150 మిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో నెలకొల్పుతారు. ఇది 500 నుంచి600వరకు అత్యంత నైపుణ్యంతో కూడిన ఉద్యోగాలను కల్పించనుంది. తొలుత ఈ సదుపాయం ఏడాదికి 250 ఇంజిన్లను ఓవర్‌హాల్ చేసే విధంగా నెలకొల్పుతారు.

ఈ వారం హైదరాబాద్ లో ప్రారంభంకానున్న శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్లు, శాఫ్రాన్ ఎలక్ట్రికల్ పవర్ ఇండియా లిమిటెడ్ గురించి శాఫ్రాన్ సిఇఒ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కు వివరించారు. శాఫ్రాన్ -హెచ్ ఎ ఎల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ బెంగళూరులో సంయుక్త రంగ సంస్థగా ఏర్పడుతుంది. శాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్,హైదరాబాద్, 36 మిలియన్ యూరోల పెట్టుబడితో ఏర్పడుతోంది. ఇది హైదరాబాద్ ఎస్.ఇ.జెడ్ లో 10 ఎకరాల స్థలంలో ఏర్పడుతుంది. ఇది అడ్వాన్స్‌డ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్లు, రొటేటింగ్ సీల్స్‌ను తయారు చేస్తుంది.

శాఫ్రాన్ ఎలక్ట్రికల్ , పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సివిల్, ఫైటర్ జెట్లకు కవచాన్ని ఉత్పత్తిచేస్తుంది. శాఫ్రాన్, హెచ్ ఎ ఎల్ సంయుక్త వెంచర్, ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్లకు సంబంధించి రిజిడ్ పైపింగ్‌ను, హెలికాప్టర్ ఇంజిన్లను తయారు చేస్తుంది. ఈ జాయింట్ వెంచ్ 160 మంది అత్యంత నిపుణులైన వారి సేవలను వినియోగించుకుంటుంది.

శాఫ్రాన్ సిఇఒ తమ కంపెనీ దీర్ఘకాలిక ప్రణాళికను రక్షణమంత్రికి వివరించారు. అలాగే భారత ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగా అడ్వాన్స్‌డ్ జెట్ ఇంజిన్లకు సంబంధించి కోడవలప్‌మెంట్, కో ప్రొడక్షన్, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ గురించి వివరించారు. ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ మాత్రమే కాకుండా శాఫ్రాన్ సంస్థకు గల ఇతర సామర్థ్యాల గురించి కూడా ఆ సంస్థ సిఇఒ, రక్షణమంత్రికి వివరించారు.

.ఫ్రాన్స్ తో వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇండియా అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు రక్షణమంత్రి తెలిపారు. హైదరాబాద్ లో కొత్త సదుపాయాలు ఏర్పాటు కానుండడంపట్ల,బెంగళూరులో జాయింట్ వెంచర్ ఏర్పాటు పట్ల ఆయన హర్షంవ్యక్తం చేశారు. మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్ , ఆత్మనిర్భర్ భారత్ వంటి భారత ప్రభుత్వకార్యక్రమాల కింద మరిన్ని సహ అభివృద్ధి, సహ ప్రాజెక్టులను ఏర్పాటుచేయాల్సిందిగా రక్షణమంత్రి పిలుపునిచ్చారు. మనం ఒక పెద్ద మార్కెట్. అయితే, మనం ఇండియలో

" మాది పెద్ద మార్కెట్. అయినప్పటికీ, పోటీతత్వంతో అవసరాలను తీర్చడం , స్నేహపూర్వక విదేశాలకు సరఫరా చేయడం కోసం మేము దేశంలో తయారీపై ఎక్కువగా దృష్టి పెడుతున్నాము. ధర ప్రయోజనాలు శిక్షణ పొందిన మానవ వనరుల లభ్యతతో సహా భారతదేశం అందించే అన్ని పోటీ ప్రయోజనాలను మీరు ఉపయోగించుకోవచ్చు, "అని ఆయన అన్నారు. ఉభయదేశాలూ, ఒకరి సామర్థ్యాన్ని మరొకరు పెంపొందించుకోవడానికి తోడ్పడగలవని ఆయన నొక్కి చెప్పారు.

కేంద్రం వైఖరి ముమ్మాటికి మోసపురితమే .. మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యపేట, జులై 7 (నేటినిజం ప్రతినిధి): విద్యుత్ సంస్కరణలపై కేంద్రం వెనకడుగు అంటూ వస్తున్న కథనాలు ముమ్మాటికీ మోసపురితమైనవని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించిన మీదటనే బీజేపీ సర్కార్ ఇటువంటి లీకేజీలు ఇస్తుందంటూ ఆయన మండిపడ్డారు. వ్యవసాయ చట్టాల విషయంలోనూ గతంలో ఇదే జరిగిందని ఆయన ఆరోపించారు. కొత్తగా తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను ఉపసంహరించు కున్నట్లు కేంద్రం ప్రకటించినప్పటికీ, అనంతర కాలంలో మళ్ళీ అవే చట్టాలు తీసుకొస్తామంటూ బీజేపీ నేతలు చేస్తున్న ప్రకటనలను ఆయన గుర్తు చేశారు.

ఈ మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈరోజు తనను కలసిన మీడియా ప్రతినిధులు మోటర్లకు మీటర్ల పై కేంద్రం వెనకడుగు అంటూ మీడియాలో వస్తున్న కథనాలపై ప్రస్తావించగా? ఆయన తీవ్రంగా స్పందించారు. సంస్కరణల మార్పు విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం లేదన్నారు. సంస్కరణలను ప్రతిపాదించిన రోజున కేంద్రం పంపిన దానికి ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖ ద్వారా స్పష్టంగా తెలియజేశారని మంత్రి జగదీష్ రెడ్డి గుర్తు చేశారు. తాజాగా వస్తున్న లీకేజీలపై కేంద్రం రాష్ట్రాన్ని సంప్రదించిన పక్షంలో ప్రజల గొంతుకకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం ఉంటుందన్నారు. విద్యుత్, వ్యవసాయ చట్టాలు దేశ ప్రజలకు గొడ్డలి పెట్టు లాంటివని ఆయన చెప్పారు.

నిధుల వినియోగానికి నూతన టెక్నాలజీ

కరీంనగర్ , జులై 7: (నేటినిజం ప్రతినిధి): మండల పరిషత్, గ్రామపంచాయతీలకు మంజూరయ్యే నిధుల వినియోగం నూతన టెక్నాలజీని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలో ఎంపీపీలకు చెక్ పవర్ ఇచ్చిన సందర్భంగా పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్‌కు జడ్పీ చైర్మన్ మధు డిజిటల్ కీని అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీల నిర్వహణ కోసం ప్రత్యేకంగా డిజిటల్ కీని ప్రభుత్వం రూపొందించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపీపీలు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బీటెక్ రవి హౌస్ అరెస్ట్

కడప, జులై 7: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పులివెందుల పర్యటన సందర్భంగా ఆయనను కలసి పులివెందుల రైతాంగ సమస్యలను వివరించేందుకు టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి గురువారం సింహాద్రిపురంలోని తన స్వగృహం నుంచి పులివెందులకు బయలుదేరారు.

అయితే అంతకు మునుపే పోలీసులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని బీటెక్ రవిని హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి తాము రైతు సమస్యల కోసమే ముఖ్యమంత్రిని కలవాలని వెళుతున్నామని తమకు అధికారులు అనుమతిని ఇవ్వాలని పట్టుబట్టారు.

దీంతో పోలీసు అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లగా వారు టీడీపీ కి చెందిన ఐదు మందితో ఒక బృందం మీడియా ద్వారా ముఖ్యమంత్రితో కలిసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం ఎమ్మెల్సీ బీటెక్ రవి విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. టీడీపీ తరఫున రైతు సమస్యలను మాట్లాడేందుకు పులివెందుల నియోజకవర్గంలోని బ్రాహ్మణ పల్లెకు చెందిన వెంకటరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, జయ భరత్ కుమార్ రెడ్డి, గుణకం పల్లె అమర్,బొజ్జాయిపల్లె రాజేశ్వర్ రెడ్డిలను ముఖ్యమంత్రి వద్దకు పంపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

ఖిలా వరంగల్ కోటలో కాకతీయ కట్టడాలు అద్భుతం..

వరంగల్, జులై 7: ఖిలా వరంగల్ లోని కోటను కాకతీయ వారసుడు కమల్ చంద్ర భంజ్ దేవ్, మంత్రులు సత్యవతి, శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నరేందర్ సందర్శించారు. వీరికి ఎమ్మెల్యే నరేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు దప్పుచప్పులు, కళాకారుల నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. కళాకారుల నృత్యాలతో కోటలో సందడి వాతావరణం నెలకొంది. ఖిలా వరంగల్ కోటలో కాకతీయ కట్టడాలను కమల్ చంద్ర భంజ్ దేవ్, మంత్రులు పరిశీలిస్తూ కలియతిరిగారు. ఖిలా వరంగల్ కోటలో కాకతీయ కట్టడాలు అద్భుతంగా ఉన్నాయని వారు కొనియాడారు.

నాన్ ఎగ్జిక్యూటివ్ వర్క్‌ఫోర్స్ వేతన ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ఖరారు చేయాలి

న్యూఢిల్లీ, జులై 7: కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) ఎన్‌సిడబ్ల్యూఏ- చీఏ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఐదు సమావేశాలను నిర్వహించిందని బొగ్గు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కంపెనీ తన నాన్-ఎగ్జిక్యూటివ్ వర్క్‌ఫోర్స్ వేతన ఒప్పందాన్ని పరస్పరం ఆమోదయోగ్యమైన పద్ధతిలో త్వరగా ఖరారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సిఐఎల్ దాని యూనియన్‌లతో స్నేహపూర్వక మరియు సామరస్యపూర్వక సంబంధాలను కొనసాగిస్తుంది. దేశంలో బొగ్గు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని విభేదాలు లేదా సమ్మెలను నివారించడానికి ప్రయత్నిస్తుంది. ప్రస్తుతం చర్చలు పురోగతిలో ఉన్నాయి మరియు సాధారణంగా ఒప్పందాన్ని ముగించడానికి సమయం పడుతుంది.ఇంతకుముందు మూడు వేతన ఒప్పందాలను విజయవంతంగా ముగించిన దేశంలోనే మొదటి సిపిఎస్‌యు సీఐఎల్ అని పేర్కొనడం సముచితం. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈసారి కూడా వేతన ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేయాలని సిఐఎల్ భావిస్తోంది.పై ప్రకటనకు విరుద్ధమైన ఏదైనా నివేదిక వాస్తవికంగా తప్పు మరియు ఏకపక్షంగా ఉంటుందని పేర్కొనబడింది.

కోడి పందాల స్థావరంపై దాడి

సంగారెడ్డి, జులై 7 (నేటినిజం ప్రతినిధి): పటాన్ చెర్ మండల పరిధిలోని చిన్న కంజర్ల గ్రామ శివారు ప్రాంతంలోని ఓ పాం హౌస్ లో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పటాన్ చెర్ డీఎస్పీ భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల దాడి చేశారు. కోడి పందాల స్థావరంపై జరిపిన దాడుల్లో రూ.10 లక్షలు స్వాధీనం, 32 కోళ్లు, 26 వాహనాలను సీజ్ చేశారు. ఈ ఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేయగా.. పరారీలో ఒక మాజీ ఎమ్మెల్యే ఉన్నట్లు సమాచారం. దీని వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు.

ప్రారంభ సభ

ముఖ్య అతిథి : బ్రహ్మశ్రీ సిలికొండ మధుసూదనాచారి గారు
తెలంగాణ శాసన సభ తొలి సభాపతి, ప్రస్తుత తెలంగాణ శాసన మండలి సభ్యులు

సభాధ్యక్షులు : ఆచార్య త్రిమూర్తుల గౌరీ శంకర్ గారు
పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం & విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సభాపతి

విశిష్ట అతిథి : బ్రహ్మశ్రీ కళా.వి.ఎస్.జనార్దన మూర్తి గారు
అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గాన సభ

గౌరవ అతిథి : బ్రహ్మశ్రీ లాలుకోట వెంకటాచార్యులు గారు
విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవాధ్యక్షులు
విశ్రాంత జాయింట్ కమిషనర్, దేవదాయ శాఖ

ప్రత్యేక అతిథి : బ్రహ్మశ్రీ వేములవాడ మదన్‌మోహన్ గారు
విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు

కీలకోపన్యాసం : ఆచార్య పులికొండ సుబ్బాచారి గారు
విశ్రాంత ఆచార్యులు, పండిత పరిషత్తుకులు

గ్రంథావిష్కరణ :
కీ॥ శే॥ డా॥ వి.వి.ఎల్.నరసింహా రావు గారి ఆంగ్ల రచనను
తెనిగించిన డా॥ పెదపాటి నాగేశ్వర రావు గారి
"శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి"

ప్రముఖ సంగీత విద్వాంసురాలు పాట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
సంగీత శాఖాధ్యక్షురాలు
డా॥ బి.రాధా గారు
అసోసియేట్ ప్రొఫెసర్ గారిచే డా॥ పెదపాటి నాగేశ్వరరావు గారి భక్తి గీతాల గానం

డా॥ పెదపాటి నాగేశ్వర రావు గారి సాహిత్యానుశీలన
మ॥ 2.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

ముఖ్య అతిథి : డా॥ రేపూరి అనంత పద్మనాభ రావు గారు
విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్, దూరదర్శన్, న్యూ ఢిల్లీ

సభాధ్యక్షులు : ఆచార్య వెలుదండ నిత్యానంద రావు గారు
సీనియర్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

శ్రీమానస ఆర్ట్ థియేటర్స్
ఆహ్వానం
మహామహోపాధ్యాయ, రాష్ట్రపతి సన్మాన విభూషిత
బ్రహ్మశ్రీ డా॥ పెదపాటి నాగేశ్వర రావు ఎం.ఎ.పిహెచ్.డి. గారి
సహస్ర పూర్ణచంద్ర దర్శన మహోత్సవం సందర్భంగా
అభినందన సభ

క : శ్రీ త్యాగరాయగానసభ (ప్రధాన వేదిక) తేది : 10-07-2022, ఆదివారం
చిక్కడపల్లి, హైదరాబాద్. ఉ॥ 11.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు

వక్తలు :
ఆచార్య వెలుదండ నిత్యానంద రావు గారు : సాహిత్య విమర్శ - పరామర్శ
తెలుగు శాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం, సీనియర్ ప్రొ

31

"ఈ నవలలో ఎన్నో పాత్రలు. కొన్ని సజీవ పాత్రలు. మరికొన్ని మాజీ ప్రధాని పీ.వీ. రాసిన 'లోపలి మనిషి' నవలలోలాగ సజీవ పాత్రలను కలగా పులగం చేసిన చిత్రణ. కొన్ని ఊహాత్మక పాత్రలు. కొన్ని ఆదర్శ పాత్రలు. వీటిక్కూడా మూలరూపాలు... లేకపోలేదు" అని రచయిత బి.యస్. రాములు అన్నారు. ఆలోచింపజేసి, చైతన్య పరచే ఈ 'చూపు' నవలను ప్రతిరోజు నేటినిజం పాఠకులకోసం...

– సంపాదకులు.



నూతన ప్రారంభం

– బి.ఎస్.రాములు
సామాజిక తత్వవేత్త
తొలి ఛైర్మన్, బీసీ కమిషన్, తెలంగాణ రాష్ట్రం
సెల్: 8331966987

మానస మహిళా అర్బన్ బ్యాంకు పనితో బిజీ అయిపోయింది. పిల్లలను రెసిడెన్షియల్ స్కూల్లో వేసింది. ఆర్టీసీ, సింగరేణి, బీడీ కార్మిక రంగాల్లో ఉన్నట్టుగా గ్రామీణ మహిళలకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతా, జనతా బీమా పాలసీ వంటివి రూపకల్పన చేయడం ఏమేరకు వీలవుతుందో ఆలోచిస్తున్నది. యేడాదికి వంద రూపాయలు చెల్లిస్తే ప్రమాదాల్లో చనిపోయినా, సహజంగా మరణించినా ఓ రెండు లక్షల రూపాయలు కుటుంబానికి బీమా చెల్లించే పథకాలు రూపొందించవచ్చా! అని పెద్దలతో చర్చిస్తున్నది. అసంఘటిత రంగంలోని కార్మికులకు, మహిళలకు ఇలా ఏవైనా పథకాలు రూపొందించాలి అని అనుకుంటున్నది. అవి ఏమేరకు సాధ్యమో ఎమ్మెల్యే రాజేశ్వరితో ప్రభుత్వంతో ఎలా పని తీసుకోవచ్చో చర్చిస్తున్నది.

వారానికోసారి మానస, సుధాకర్ కలిసి వెళ్లి పిల్లలను కలిసి వస్తున్నారు.

ఆర్డీవో సుధాకర్ డీఆర్‌డీఏ ప్రాజెక్టు ఆఫీసర్‌గా అదనపు బాధ్యతతో ఊర్లు తిరుగుతున్నాడు.

ఎమ్మెల్యే రాజేశ్వరి మానసతో ఎక్కడెక్కడ మహిళా బ్యాంకులు, వాటి కౌంటర్‌లు పెట్టాలో కోరుతూ వస్తున్నది. ముందుగా అందర్నీ బ్యాంకు ఖాతాలు తెరవాలని, తద్వారా ఒకరకమైన సంఘటిత రంగంలోకి వచ్చినట్లవుతుందని మానస, ఎమ్మెల్యే రాజేశ్వరి గ్రామీణ మహిళలకు అర్థం చేయిస్తూ కలిసి పర్యటిస్తున్నారు. కారులో, జీపులో, బస్సులో ఎలా వీలైతే అలా రాజేశ్వరి మానస పల్లెలు, పట్టణాలు తిరుగుతున్నారు. పల్లెల్లో రాజకీయాలు మరీ ఈర్ష్యతో కొనసాగడం మానసకు అంతుపట్టలేదు.

"మేడం! పేదరికం వల్ల, కుల వ్యవస్థ నేర్పిన అంతరాల వల్ల ఒకర్ని ఒకరు ఓర్వలేని దశలో వారి వ్యక్తిత్వాలు కుంచించుకు పోతున్నయి. వాళ్లు ఎదిగితే వాళ్ల వ్యక్తిత్వాలు కూడా ఎదుగుతయి. ఇట్లనే ఉంటే చిన్న చిన్న విషయాలకు కూడా కొట్లాడుకుంటరు. శతృత్వాలు పెంచుకుంటరు. వీటన్నిటికి పరిష్కారం పేదరికం నిర్మూలన. అయినా నేను మీకు చెప్పేంత గొప్పదాన్ని కాదు మేడం. మీక్కూడా అన్ని తెలుసు. చిన్నప్పుడు మీరు జయ మేడమ్ ఇంట్లో పల్లెల్లోనే కదా పెరిగింది. మీకు తెలువని పల్లె మనస్తత్వాలా? మనం కాస్త ఎదిగినం. మన వ్యక్తిత్వాలు, లక్ష్యాలు ఎదిగినయి. వాళ్లు అక్కడ్నే ఆగిపోయిన్రు. గంతే తేడా..." ఎమ్మెల్యే స్టయిల్లో రాజేశ్వరి మాట్లాడ్డం మానసకు చాలా సంతోషంగా ఉంది. తన స్టూడెంట్ ఇంత ఎదగడం ఎంత సంతోషమో... తానైనా ఇంత హుందాగా ఎదిగి ఉండేదా? అనుకుంది మానస. అదేమాట మహీంద్ర జీపులో వెల్తూ వెల్తూ అంది మానస.

"అవసరం, అనుభవం అనేక విషయాలు నేర్పుతుంది మేడం. మీరు నాకన్నా గొప్పగా ఎదుగుతరు" అంది రాజేశ్వరి.

అలా అనేక విషయాలు పరస్పరం చర్చించుకుంటూ, అవగాహన పెంచుకుంటూ ప్రజలను కలుస్తూ వస్తున్నారు.

అప్పుడప్పుడు పల్లెల్లోనే చీకటి అవుతున్నది. కరెంటు కోతలు పెరుగుతున్నాయి. రాత్రుళ్లు పొలాలకు నీళ్లు పెట్టడానికి వెళుతున్న రైతులు... మానస కారులో, జీపులో పర్యటిస్తుంటే మళ్లీ కొత్త బాల్యం వచ్చినట్టుగా అనిపిస్తోంది.

"రాజేశ్వరీ! నీ క్లాస్‌మేట్స్ ఎవుడైనా కలుస్తుంటరా! సుష్మ, మేఘన, స్వాతి, జ్యోతి, దీపిక ఇపుడేం చేస్తున్నరు". అడిగింది మానస.

"అపుడపుడు కలుస్తుంటరు మేడమ్. కాంట్రాక్ట్ లెక్చరర్ పోస్టులను పర్మినెంటు చేయాలని నన్ను డిమాండు చేస్తుంటరు. నా చేతిలో ఏమున్నది?. మేఘన కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నది. గీ పని కూడా చేయకపోతే నువ్వు ఎందుకు ఎమ్మెల్యే అయినవే అని అది తిడుతుంటది. దానికి ఒక బిడ్డ. ఇపుడు మళ్లీ క్యారీయింగ్. సుష్మ కూడా ప్రైవేట్ కాలేజిలో లెక్చరర్‌గా పని చేస్తున్నది. అది ఇంకా పెళ్లి చేసుకోలేదు. దానికి పెళ్ళిమీద ధ్యాసే లేదు".

> "అప్పుడప్పుడు పల్లెల్లోనే చీకటి అవుతున్నది. కరెంటు కోతలు పెరుగుతున్నాయి. రాత్రుళ్లు పొలాలకు నీళ్లు పెట్టడానికి వెళుతున్న రైతులు.."

"ఏమైంది? ఎందుకు? అపుడు నేను కోపానికి వచ్చినందుకా?" అని అడిగింది మానస.

"అదేం కాదు మేడమ్! దానిగురించి ఏం చెప్పాలె. అది ఫుల్ టైం లెక్చరర్‌గా గవర్నరమెంట్ కాలేజీలో ఉద్యోగం దొరికినంక చేసుకుంటదట. కట్నం లేకుండ ఎవరు చేసుకుంటరు. ఆమధ్య సుష్మ నాన్న చనిపోవడంతో ఫ్యామిలీ బాగా డిస్టర్బ్ అయిపోయింది. ఒప్పుకున్న పెళ్లి ఎత్తిపోయింది" అంది రాజేశ్వరి.

"ఆ పిల్లగాడు చేసుకున్నా అయిపోయేదేమో" అంది మానస.

"వాడా మేడం! వాడు ఇద్దర్ని మోసం చేసిండు. మూడోసారి మోసం చేస్తే దొరికిచ్చుకొని తన్నింద్రు. దొరకబట్టి పెండ్లి చేసిన్రు. వాడిప్పుడు కుక్కిన పేను" అంది ఎమ్మెల్యే రాజేశ్వరి.

మధ్యమధ్యలో ఎవరెవరో పలకరిస్తున్నారు. నమస్కరిస్తున్నారు. సంభాషణ తెగిపోతున్నది. వాల్లు చెప్పింది వింటూ, సరేనంటూ, ముందుకు సాగుతున్నారు. ఏదో జ్ఞాపకం వచ్చినట్టు...

"అవును మేడం! సులోచన మేడం చాలా రోజుల్నుంచి కనపడ్తలేదు. మీకేమైనా తెలుసా?" అడిగింది రాజేశ్వరి.

"సులోచన మేడం వాళ్ళాయనకు ఆఫ్రికాలో లెక్చరర్‌గా మంచి ఆఫర్ వచ్చిందట. ఐదేళ్ళ కాంట్రాక్ట్. మంచి జీతం, లీవ్ పెట్టి పోయింది. సులోచన మేడం కూడా లీవ్ పెట్టి అక్కడే వెతుక్కుంటానని పోయింది" వివరించింది మానస.

అంతలో సెల్‌ఫోన్ మోగింది. మానస ఎత్తింది. అవతలినుంచి జయ.

"మంచి పిల్లగాడు దొరికిండే" నవ్వుతూ అంది జయ.

"నీకేనా!" అంటూ అభినందించింది మానస.

"నీ తెలివి అట్లేడిచిందా! నేను చెప్తున్నది అరుణ్ గురించి. మనోజ్ అరుణ్‌ను ఏదైనా పని ఇప్పించమని పంపిండు. ఫీల్డ్ మేనేజర్‌గా మనదగ్గర పని చేస్తున్నడు. ఒక మంచి సంబంధం చూడే..." అంది జయ.

"సుష్మకు మ్యాచ్ అవుతుందా మేడం అడగండి" అంది ఎమ్మెల్యే రాజేశ్వరి.

అలా చాలాసేపు ఫోన్‌లో ఇద్దరి వివరాలు చర్చించి చాలా బాగుం టుందని ఏకాభిప్రాయానికి వచ్చారు. ఫోన్ పెట్టేస్తూ "ఈ సెల్‌ఫోన్ రమ్య పంపించి పెద్ద పని పెట్టింది. మనం జేస్తే నిమిషానికి ఆరు రూపాయలు. ఫోన్ ఎత్తితే కూడా నిమిషానికి మూడు రూపాయలు. ఇట్ల నిమిషానికి తొమ్మిది రూపాయలు గుంజుతున్నరు. దీని గురించి మీరేమి చేయరాదా?" అని అడిగింది మానస.

"అంతా ప్రైవేటైజేషన్ కదా మేడం. ఎయిర్‌టెల్ వాడు ఇట్ల వందల కోట్లు సంపాయిస్తున్నడు. ఎవరడగాలె. కేంద్రంలో ఉన్న పెద్దలే ఇది పెట్టిన్రు"

జి జి జి

అలా సుష్మ, అరుణ్‌ల పెళ్ళి మనోహర్ పెళ్ళిలాగే సింపుల్‌గా జరిగి పోయింది.

> "మీ ఆయన శ్రీనివాస్ ఎంత చెప్పినా వద్దంటున్నవట" మళ్లీ ప్రశ్నించింది మానస. "మొగోల్లకేంది? ఏమైనా చెపుతరు. భారం మోసేది, కని పెంచేది ఆడోళ్లు. ఆ కష్టం వాల్లకేం తెలుసు. నాక్కూడా కనాలనే ఉన్నది. కానీ ఈ రాజకీయాలు చూస్తలేరా మేడమ్?"

మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ తర్వాత తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.

జి జి జి

"ఏమీ తెలవనప్పుడు గొప్ప గొప్ప ఊహలు, ఆదర్శాలు ఎదుగుతయి. అనుభవాలు, వాస్తవాలు మనకు ఊహలే రాకుండ చేస్తయి మేడం".

"ఇదంతా సమాజం చేసే థాట్ పోలీసింగే నంటవా!"

"అవును మేడం!"

"సరేగానీ రాజేశ్వరీ! ఇంకా ఎంతకాలం వాయిదా వేస్తవ్. ఒక్కరినేనా కంటే మంచిది" అంది మానస.

"మీరే బాధపడితిరి కదా మేడమ్. అంత తొందరగా కాన్పు కాకపోతే నేను కూడా గ్రూప్ వన్ పాసయ్యేదాన్ని అని అంటిరి. ఇప్పుడేమో నన్ను కనుమని అంటున్నరు" అంటూ ప్రశ్నార్థకంగా చూసింది రాజేశ్వరి.

"మీ ఆయన శ్రీనివాస్ ఎంత చెప్పినా వద్దంటున్నవట" మళ్లీ ప్రశ్నించింది మానస.

"మొగోల్లకేంది? ఏమైనా చెపుతరు. భారం మోసేది, కని పెంచేది ఆడోళ్లు. ఆ కష్టం వాల్లకేం తెలుసు. నాక్కూడా కనాలనే ఉన్నది. కానీ ఈ రాజకీయాలు చూస్తలేరా మేడమ్? ఆయనేమో ఈ రాజకీయాలు పట్టించుకోడు. బలార్షా నుంచి నాగపూర్ దాకా ఆయన పనులేవో ఆయన చూసుకుంటండు. నేను కనాలంటే తొమ్మిది నెలలు.. ఆ తరువాత కనీసం పది నెలలు ఎటూ సక్కగ పోరాదు.. రారాదు.. తిరగరాదు. ఈ లోపల రాజకీయాలు ఏమయిపోతయి? నన్ను ప్రజలు క్షమిస్తరా?" అంది బేలగా రాజేశ్వరి.

"అట్ల అనుకుంటే ఎట్ల రాజేశ్వరీ! బెనజీర్ భుట్టో పాకిస్థాన్‌లో ప్రధానమంత్రి పదవిలో ఉంటూ ప్రసూతి అయింది.. కన్నది.. పెంచింది" అంటూ చెప్పుకొచ్చింది మానస.

"పెద్ద పదవిలో ఉన్నోల్లకు వీలయితయిగాని, ఈ చిన్న పదవిలో ఎలా సాధ్యం మేడమ్?" వాపోయింది రాజేశ్వరి.

"ఏ వయస్సుకు ఆ ముచ్చట అన్నరు పెద్దలు. ఆలస్యమైతే గర్భసంచి ఎండుకపోతది. ఆ తరువాత కాన్పు అవడం కష్టమైతది. నీ ఇష్టం" అంది మానస.

"అయితే మేడమ్! మీరన్నట్టు కంటా. మరి ఈసారి మీరు ఎమ్మెల్యేగా పోటీ చేయండి. వీలైతే ఎంపీగా పోటీ చేయండి. నేను జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్‌గా పోటీ చేస్త. అలా టైమ్ అడ్జెస్ట్ అయితది. అది వీలుకాకపోతే మన మహిళా అర్బన్ బ్యాంకు ఛైర్‌పర్సన్‌గా చేస్త" అంటూ నవ్వింది రాజేశ్వరి.

ఒక్కసారిగా జీపు ఎత్తేసినట్టయింది.

"చీకట్లో రోడ్డుమీద గుంతలు కనపడలేదు మేడం" అంటూ డ్రైవర్ సంజాయిషీ యిచ్చాడు. కుదేసిన శరీరాన్ని స్వాధీనంలో తెచ్చుకుంటూ వెన్నెలలా నవ్వుతూ అంది మానస.

"రాజేశ్వరీ! నాకా ఇంట్రెస్టు పోయింది. రాజకీయాలు ఎంత రిస్కుతో కూడుకున్నాయో నిన్ను చూస్తేనే తెలుస్తోంది కదా! ఎప్పుడూ అన్నిట్లోను రాజకీయాలే. ఈ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు చేయూతనందించే రంగాల్లో పని చేయడం చాలా అవసరం. ప్రస్తుతానికి నేను బ్యాంకింగ్ రంగం ద్వారా ముందుకు సాగుత. బ్యాంకు ఛైర్ పర్సన్‌గా నా సేవలు అందిస్త. డ్వాక్రా సంఘాలను, మహిళా స్వశక్తి సంఘాలను మన మహిళా బ్యాంకుతో అనుసంధానించే ఆలోచన చేస్తున్న. మహిళల ఉపాధి కల్పనకు తోడ్పడడంతో పాటు వారికి ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ కూడా కల్పించడం గురించి ఏం చేస్తే బాగుంటుందో ఆలోచిస్తున్న... అట్లనే మహిళల సంక్షేమం గురించి మహిళా బ్యాంకు ద్వారా కొంత సొమ్ము పేద మహిళలకు, పేద బాలికల స్కూళ్ల కోసం పెడితే ఎలా ఉంటుంది? అన్నీ ప్రైవేటైజేషన్ చేస్తున్నరు. అట్లనే ఇన్‌కమ్ ట్యాక్స్ వసూలు చేసే బదులు దాన్ని వాల్లే సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టి లెక్క చూపిస్తే చాలు అని అనవచ్చు కదా!" అంది మానస. కాసేపు మౌనం. ఆ తరువాత మళ్లీ అంది మానస...

"రాజేశ్వరీ! ఇప్పుడు ఏమి అనిపిస్తోందంటే... ఏదో ఒక మంచి ఉద్యోగమే కాస్త మంచిదని. సుధాకర్‌కు ఉద్యోగం ఉండడం వల్లనే నేను ఇంత హాయిగా తిరగగలుగుతున్నాను. పని చేయగలుగుతున్నాను. కాదంటావా?"

"మీరన్నది నిజమే మేడమ్. ఉద్యోగం అనేది జీవితానికి స్థిరత్వాన్ని ఇస్తుంది. మీరన్నట్టు అందరికీ వ్యాపారాలు, వ్యవహారాలు, రాజకీయాలు సరిపడవు మేడమ్... అవి కొందరికే అచ్చి వస్తయి. అందుకే చాలా మంది ఉద్యోగాలనే కోరుకుంటున్నరు. నేను కూడా టీచర్‌నో, లెక్చరర్‌నో అవుదా మనుకున్న. కానీ మీరు రాజకీయాల్లో దిగాలని చెప్పిన పాఠాలే నన్ను ఈ వైపు నడిపించినయి. మా ఊరి రాజకీయాలు కూడా నన్ను రాజకీయాల్లోకి రావడానికి ప్రేరేపించినయి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ విస్తరిస్తున్నది. అందుకునే వాళ్లు అందుకుంటున్నరు. ఉద్యోగాలు వెతుక్కునే వాళ్లు ఉద్యోగాలే చూసుకుంటున్నరు... నా అభివృద్ధికి గైడ్ అండ్ ఫిలాసఫర్ మీరే మేడమ్." అంటూ ఎమ్మెల్యే రాజేశ్వరి రెండు చేతులు ఎత్తి మానసకు నమస్కరించింది.

వెన్నెల విరగకాస్తోంది. జీపు సాఫీగా సాగిపోతోంది.

చలనచిత్రరంగంలో ధృవతారలు ఘంటసాల, ఎస్.పి.బాలు- ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం

హైదరాబాద్, జులై 7:ప్రపంచ చలన చిత్రరంగంలో ధృవతారలు ఘంటసాల, ఎస్.పి.బాలు అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ సాయిలలిత మ్యూజిక్ అకాడమీ అధినేతలు, డాక్టర్ టి.వి.రావు, లలితారావు ఆధ్వర్యంలో సినీ నేపథ్య గాయకులుగా 25 వసంతాలు పూర్తి చేస్తున్న సందర్భంగా వినోద్‌బాబుకు 'ఘంటసాల-బాలు' పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. స్వరకిన్నెర సభ జరిగింది. స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పురస్కారాన్ని ప్రదానం చేసిన అనంతరం ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ సంగీతం పట్ల అధ్యయనం, అభిమానం ఉంటే తప్ప రాణించడం చాలాకష్టమని వినోద్‌బాబు, శాస్త్రీయ సంగీతంలో ప్రవేశం ఉండడం వల్లే గొప్ప గాయకుడిగా పేరును సంపాదించారన్నారు. సంగీతం పట్ల అధ్యయనం, అభిమానం ఉంటే తప్ప రాణించడం చాలా కష్టం అని అన్నారు. ఘంటసాల, ఎస్‌పి వారివారి రంగాల్లో అత్యున్నతస్థాయికి ఎదిగారంటే ఎన్నో కష్టాలుపడ్డారు కాబట్టే ఈస్థాయికి వచ్చారని అన్నారు. ప్రపంచంలో మహానుభావులు ఒక్కసారే పుడుతారని, మళ్లీ పుట్టరని, ఎస్.పి. బాలు, ఘంటసాల ఒక్కసారే పుడుతారని మళ్లీ జన్మించే అవకాశం లేదని అన్నారు. ఎవరైతే వారివారి మార్గాన్ని, ఎంచుకున్న లక్ష్యాన్ని నిర్మించుకుంటారో వారే చరిత్రలో నిలిచిపోతారని, వారే ఘంట సాల, ఎస్.పి. బాలు అని అన్నారు. వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు మాట్లాడుతూ వినోద్‌బాబు ఎంతో గొప్ప గాయకుడిగా ఎదిగారని, ఘంటసాల, బాలు పురస్కారాన్ని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఆరాధన సంస్థ అధినేత లోకం కృష్ణయ్య, శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు, హిందీ, సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు అద్భుతంగా గానం చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు కేంద్ర మంత్రి సోమ్ పర్కాష్ సూచన

న్యూఢిల్లీ, జులై 7: ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని.. సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోమ్ పర్కాష్ లబ్ధిదారులకు సూచించారు. కేంద్ర మంత్రి పర్కాష్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో వివిధ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఇలక్కియతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. అదే విధంగా పరిశ్రమలు, హౌసింగ్, వ్యవసాయం, పౌర సరఫరాలు; మహిళ, శిశు సంక్షేమం; వైద్య, ఆరోగ్యం; గ్రామీణ నీటి సరఫరా తదితర విభాగాల్లో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్, రూరల్), ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్), ప్రధానమంత్రి ఉజ్వల యోజన, జీఎం-జీకేఏవై, పోషణ్ అభియాన్, ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి ముద్రా యోజన పథకాల లబ్ధిదారులతో ముచ్చటించి సదరు పథకాల ద్వారా కలిగిన ప్రయోజనం, జీవితాల్లో వచ్చిన అభివృద్ధిని తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను మంత్రికి తెలియజేయగా, ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు గణాంకాలతో సహా వాటి ప్రగతిని వివరించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల లబ్ధిదారులు పథకాల ద్వారా పొందిన ప్రయోజనాలను వివరించారు. తొలుత ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) అమలుతీరును జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం టి.మురళి వివరించారు. ఈ పథకం కింద జిల్లాలో 2020-21లో 75, 2021-22లో 78 యూనిట్లతో పాటు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 11 యూనిట్లు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు రుణాలు పొంది.. తమతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పిస్తున్న తీరును వివరించారు. అదే విధంగా కాకినాడ, గాంధీనగర్‌కు చెందిన పీఎంఈజీపీ లబ్ధిదారు మాట్లాడుతూ తనకు చిన్నప్పటినుంచి పారిశ్రామికవేత్త కావాలనే కోరిక ఉండేదని.. పీఎంఈజీపీ పథకం ద్వారా ఇప్పుడది నెరవేరిందన్నారు. పరిశ్రమల శాఖ అధికారులు చక్కటి ప్రోత్సాహం అందించడంతో బ్యాంకు ద్వారా రూ.25 లక్షల రుణంతో పాటు ఏపీఐఐసీ ద్వారా స్థలం పొంది ఫాల్ జీ బ్రిక్స్ యూనిట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ వ్యాపారం ద్వారా 20 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గృహ నిర్మాణంపై జరిగిన సమీక్షలో జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస యోజన కింద అర్బన్ ఆవాసాల్లో 2016-17 నుంచి ఇప్పటి వరకు 83,324 ఇళ్లు మంజూరు అయ్యాయని, 77 శాతం మేర గ్రౌండింగ్ జరిగినట్లు హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్ తెలియజేశారు. జిల్లాలో దాదాపు మూడు వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం స్థలాలను సేకరించి, అన్ని సౌకర్యాలతో పెద్దపెద్ద లేఅవుట్లుగా అభివృద్ధి చేసి లబ్ధిదారులకు పట్టాలు మంజూరుచేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా మంత్రికి వివరించారు. కాకినాడ రూరల్, తిమ్మాపురానికి చెందిన ఆది ఝాన్సీ పీఎంఏవై పథకం కింద నిర్మించుకున్న ఇంటిలో తమ కుటుంబం ఎంతో సంతోషంగా ఉంటోందని.. గతంలో వేలకు వేలు అద్దెలుగా చెల్లించి, కష్టాలు పడేవారమని ఇప్పుడు సొంతిటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేస్తూ తమ ఇళ్ల ఫోటోలను మంత్రికి చూపిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. 2018, డిసెంబర్ 1న ప్రారంభమైన

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా కేంద్ర ప్రభుత్వం జనవరి, మే, అక్టోబర్‌లో రూ. 2 వేలు చొప్పున ఏటా అందిస్తున్న రూ. 6 వేల ఆర్థిక సహాయంతో వడ్డీ వ్యాపారుల బారి నుండి బయటపడినట్లు పెదపూడికి చెందిన రైతు వీర్రాజు మంత్రికి వివరించారు. కట్టెలు, కిరోసిన్ పొయ్యిలపై వండుతూ పొగబారిన తమ జీవితాల్లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద రూ. 1,600 ఆర్థిక సహాయంతో పొందిన ఎల్‌పీజీ కనెక్షన్ తమ రోజువారీ జీవితంలో వెలుగు నింపిందని, అదే విధంగా కోవిడ్ సమయంలో గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన బియ్యం, కందిపప్పుతో పేద కుటుంబాలకు ఆహార భద్రత లభించిందని లబ్ధిదారులు వివరించారు. ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్ మిషన్, ముద్రా యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు తమ రోజువారీ జీవితాల్లో ఎలాంటి మార్పులు తెచ్చిందీ ఉదాహరణలతో సహా లబ్ధిదారులు మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సోమ్ పర్కాష్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అమలుచేయడంలో కృషి చేస్తున్న అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. పథకాల ద్వారా ప్రయోజనం పొంది, తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకున్న లబ్ధిదారులు వ్యక్తంచేసిన ఆనందాన్ని, కృతజ్ఞతలను గౌరవ ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

అనంతరం కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ తదితరులతో కలిసి 6,577 మంది వీధి విక్రయదారులకు పీఎం స్వానిధి ద్వారా రూ. 8.34 కోట్ల రుణ సహకారానికి సంబంధించిన మెగా చెక్‌ను కేంద్ర మంత్రి లబ్ధిదారులకు అందజేశారు.

సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, పరిశ్రమల శాఖ జీఎం టి.మురళి, ఎల్‌డీఎం ఎస్.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్, డీఎంహెచ్‌వో డా. ఎ.హనుమంతరావు, పీడీ హౌసింగ్ బి.సుధాకర్ పట్నాయక్, సీపీవో పి.త్రినాథ్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ తదితరులు హాజరయ్యారు.

గ్యాస్ ధరలు తగ్గించే వరకు పోరాటం : ప్రభుత్వ విప్ బాల్క సుమన్

కరీంనగర్ , జులై 7: (నేటినిజం ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని, అప్పటివరకు ప్రజల తరపున పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సర్కారు 2014లో అధికారం చేపట్టిన రోజున గ్యాస్ సిలిండర్ ధర 470 రూపాయలు ఉండగా ప్రస్తుతం 1105 రూపాయలకు చేరడం ప్రజలపై ఎంత భారం మోపారో తెలిపేందుకు నిదర్శనం అన్నారు. కేంద్రం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్యులు పస్తులు ఉంటున్నారన్నారు. ఈ ధర్నాలోమంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తో పాటు తెరాస ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గల్లంతైన జాలర్ల ఆచూకీ లభ్యం..

అమరావతి, జులై 7: కృష్ణా జిల్లాలో గల్లంతైన జాలర్ల ఆచూకీ లభ్యమైంది. మత్స్యకారులు క్షేమంగా బయటపడ్డారు. నాలుగు రోజుల క్రితం జాలర్లు గల్లంతయ్యారు. అమలాపురం కొత్తపాలెంలో జాలర్లు క్షేమంగా ఉన్నారు. కుటుంబ సభ్యులకు అధికారులు సమాచారమిచ్చారు. తప్పిపోయిన జాలర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు మత్స్యకారులు క్షేమంగా బయటపడడంతో వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ రాజీనామా

న్యూఢిల్లీ, జులై 7: బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ ఎట్టకేలకు తన పదవి నుంచి తప్పుకున్నారు. మంత్రుల వ్యతిరేకతతో ఆయన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్ష పదవి నుంచి కూడా బోరిస్ జాన్సన్ తప్పుకున్నారు. అక్టోబర్‌లో జరిగే భేటీలో కన్జర్వేటివ్ పార్టీకి కొత్త నాయకుడిని ఎన్నుకోనున్నారు.

జాన్సన్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ 54 మంది మంత్రుల రాజీనామాతో ప్రధాని పదవి నుంచి వైదొలిగేందుకు ఆయన అంగీకరించారు. క్రిస్ పించర్‌పై లైంగిక దుష్ప్రవర్తన ఆరోపణల గురించి తెలిసినా ఆయనను డిప్యూటీ విప్‌గా నియమించడం పట్ల కన్జర్వేటివ్ ఎంపీలు జాన్సన్‌పై మండిపడుతున్నారు. మంత్రులు రిషి సునక్, సాజిద్ జావిద్‌లు జాన్సన్ తీరును ఆక్షేపిస్తూ రాజీనామా చేయడంతో పలువురు మంత్రులు ఇదే బాటపట్టారు.

మరోవైపు నూతన కన్జర్వేటివ్ నేత ఎన్నికయ్యే వరకూ బోరిస్ జాన్సన్ ప్రధానిగా కొనసాగుతారని బీబీసీ పేర్కొంది. జాన్సన్ తన రాజీనామాను ధ్రువీకరించిన అనంతరం తదుపరి ప్రధానిని నిర్ణయించేందుకు కన్జర్వేటివ్ నాయకత్వ ఎన్నిక వివరాలు వెల్లడికానున్నాయి. ఇక 2019లో లైంగిక దుష్ప్రవర్తన ఆరోపణలు ఎదుర్కొన్న క్రిస్ పించర్‌కు కేబినెట్‌లో సీనియర్ సభ్యుడిగా జాన్సన్ నియమించడం బ్రిటన్‌లో దుమారం రేపింది.

పించర్‌పై లైంగిక ఆరోపణల విషయం జాన్సన్‌కు తెలియదని జులై 1న బ్రిటన్ ప్రభుత్వం పేర్కొంది. అయితే ఇది వాస్తవం కాదని, ఈ ఆరోపణల గురించి ప్రధానికి తెలుసని ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు. ప్రధాని అసత్యం చెబుతున్నారని 2015 నుంచి 2020 వరకూ బ్రిటన్ విదేశాంగ కార్యాలయంలో సీనియర్ అధికారిగా పనిచేసిన సైమన్ మెక్ డొనాల్డ్ ఆరోపించడం కలకలం రేపింది. ఆపై పించర్‌ను ప్రమోట్ చేసే విషయంలో పొరపాటు జరిగిందని బ్రిటన్ ప్రధాని బొరిస్ జాన్సన్ అంగీకరించారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమల, జులై 7: తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు 15 గంటల సమయం పడుతున్నది. కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయి ఉన్నాయి. క్యూ లైన్లో నిల్చొని ఉన్న భక్తులకు తాగునీరు, పాలు, పులిహోర అందిస్తున్నారు. భక్తులు సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసింది. కాగా, సెప్టెంబర్ నెలకు గాను ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను టీటీడీ ఇవాళ విడుదల చేసింది.

తిరుమలలో రద్దీ కొనసాగుతున్నది. గత రెండు రోజులుగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్నారు. దాంతో తిరుమల కొండపై కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి ఎస్ఎంసీ జెనరేటర్ వరకూ క్యూ కొనసాగుతున్నది. ఒక్కసారిగా భక్తులు చేరుకోవడంతో అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. నిన్నటి నుంచే భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. క్యూ లైన్లలో ఉన్న వారికి అన్నప్రసాదాలు, మంచినీరును టీటీడీ అధికారులు అందజేస్తున్నారు.

ఇలాఉండగా, భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి హుండీ కలెక్షన్ కూడా పెరిగిపోయింది. బుధవారం ఒక్కరోజే 76,418 మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. 38,629 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. హుండీ ఆదాయం రూ. 4.73 కోట్లని టీటీడీ అధికారులు తెలిపారు. భక్తులందరికీ దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నందున సంయమనం పాటించాలని వారు కోరుతున్నారు. మరోవైపు సెప్టెంబర్ నెలకుగాను ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను అధికారులు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. ఉదయం 9 గంటలకు ఆన్ లైన్‌లో ప్రత్యేక దర్శనం టిక్కెట్లు విడుదలయ్యాయి. సెప్టెంబర్ నెలలో శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం చేసుకోవాలనుకునే వారు ఆన్ లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాలి.

ప్రస్తుత రోజుల్లో ప్రకృతి వ్యవసాయమే ఉత్తమ ఎంపిక: ఏపీ సీఎం జగన్

కడప, జులై 7:ప్రస్తుత రోజుల్లో ప్రకృతి వ్యవసాయమే ఉత్తమ ఎంపిక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రసాయనాలు కలిగిన ఆహారాల వల్ల అనేక రకాల క్యాన్సర్లు వస్తాయని, ఆహార ఉత్పత్తుల్లో రసాయనాలను తగ్గించాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమని అభిప్రాయపడ్డారు. వైఎస్ఆర్ కడప జిల్లా పర్యటనలో భాగంగా గురువారం మధ్యాహ్నం పులివెందులలోని ఏపీకార్ట్‌లో న్యూటెక్ బయోసైన్సెస్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 6 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని సీఎం జగన్ చెప్పారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామాలపై ఎక్కువగా దృష్టి సారించాలని, గ్రామస్థాయి నుంచి శిక్షణ అవసరమని సూచించారు. ఆర్‌బీకేల ద్వారా ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అంతర్జాతీయ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు తెలిపారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించేందుకు ప్రభుత్వం తరపున అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు వివిధ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

కుందుర్తి శతజయంతి
సందర్భంగా
ఫ్రీవర్స్ ఫ్రంట్ ప్రతిభా పురస్కారాలు

తేది ||16-07-22, శనివారం || సాయంత్రం 4గం.లకు
సమావేశం: జూమ్ అంతర్జాల వేదిక

> తొలి పలుకులు - శీలా సుభద్రాదేవి

> అధ్యక్షత, కవుల పరిచయం - శ్రీ సుధామ గారు

ప్రతిభా పురస్కార స్వీకర్తలు
1) శ్రీ అడిగోపుల వేంకటరత్నంగారు
2) శ్రీ దాట్ల దేవదానం రాజుగారు
3) శ్రీ రాధేయగారు
4) శ్రీ దేవరాజు మహారాజుగారు
5) శ్రీ సీతారాం గారు
6) అనిశెట్టి రజితగారు

> పురస్కార గ్రహీతల స్పందన

> వందన సమర్పణ - కుందుర్తి కవిత

- ఫ్రీవర్స్ ఫ్రంట్

ఎన్.ఎఫ్.ఎస్.ఎ. అమలు జనరల్ కేటగిరీ..

న్యూఢిల్లీ, జులై 7: 'జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్.ఎఫ్.ఎస్.ఎ.) అమలుకు సంబంధించిన రాష్ట్రాల ర్యాంకింగ్ సూచిక'లో ఒడిశా రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. ఉత్తరప్రదేశ్ రెండవ స్థానంలో నిలవగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 3వ స్థానం సాధించింది. ఇక ఇందుకు సంబంధించి ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సూచిక విభాగంలో త్రిపుర ప్రథమ ర్యాంకులో నిలవగా, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం వరుసగా తదుపరి స్థానాలను సొంతం చేసుకున్నాయి. ఇక ప్రత్యక్ష నగదు బదిలీ పథకం (డి.బి.టి.) పనితీరుకు సంబంధించి మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో దాద్రా-నాగర్ హవేళీ, డామన్-దయ్యూ అగ్రస్థానంలో నిలిచింది.

జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్.ఎఫ్.ఎస్.ఎ.) అమలుకు సంబంధించిన వివిధ రాష్ట్రాల ర్యాంకింగ్ వివరాలతో కూడిన సూచిక మొదటి ఎడిషన్‌ను కేంద్ర వినియోగదార్ల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, జవుళి, వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ రోజు ఢిల్లీలో ప్రకటించారు. 'భారతదేశంలో పౌష్టికాహారం, భద్రత' అనే అంశంపై వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ఆహార శాఖల మంత్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గోయల్ ఈ ర్యాంకులను వెలువరించారు. కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కేంద్ర వినియోగదార్ల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి, ఆ శాఖ కార్యదర్శి సుధాంశు పాండే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 8రాష్ట్రాల ఆహార శాఖల మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.

దేశవ్యాప్తంగా ఎన్.ఎఫ్.ఎస్.ఎ. తదితర సంస్కరణల అమలులో వివిధ రాష్ట్రాలు సాధించిన ప్రగతిని తెలియజెప్పేందుకు "ఎన్.ఎఫ్.ఎస్.ఎ. రాష్ట్రాల ర్యాంకింగ్ సూచిక" ద్వారా ప్రయత్నం జరిగింది. ఆహార భద్రతా చట్టం అమలులో వివిధ సంస్కరణలను అమలు చేయడంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చేపట్టిన చర్యలను గురించి ఈ సూచిక ప్రధానంగా ప్రస్తావిస్తుంది. ఎన్.ఎఫ్.ఎస్.ఎ. చట్టం కింద చేపట్టిన ప్రజాపంపిణీ ప్రక్రియపైన మాత్రమే ప్రస్తుతానికి ఈ సూచిక ఎక్కువగా తన దృష్టిని కేంద్రీకరించింది. అయితే భవిష్యత్తులో ఆహార ధాన్యాల సేకరణ, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పి.ఎం.జ.కె.ఎ.వై) పథకంకింద ఆహార ధాన్యాల పంపిణీపై కూడా ఈ సూచిక దృష్టిపెట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రధానంగా నిర్దేశిత లక్ష్యంతోకూడిన ప్రజాపంపిణీ వ్యవస్థ (టి.డి.పి.ఎస్.) ద్వారా ఎన్.ఎఫ్.ఎస్.ఎ. అమలుకు సంబంధించిన మూడు ముఖ్యమైన అంశాల ప్రాతిపదికపై ఈ సూచికను రూపొందించారు. అవి : తి) ఎన్.ఎఫ్.ఎస్.ఎ.-వర్తింపు, లక్ష్యం, చట్టం నిబంధనల అమలు, తితి) బట్వాడా వేదిక, తితితి) పౌష్టికాహార చర్యలు. ఇక ఎన్.ఎఫ్.ఎస్.ఎ. అమలుకు సంబంధించిన వివిధ రాష్ట్రాల ర్యాంకింగ్ వివరాలను అనుబంధం-1లో చూడవచ్చు.

జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్.ఎఫ్.ఎస్.ఎ.)ను 2013వ సంవత్సరం జూలై 5వ తేదీన ఆమోదం పొందింది. దేశవ్యాప్తంగా ఈ చట్టం అమలులోకి వచ్చిన జూలై 5వ తేదీని దృష్టిలో ఉంచుకుని, ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు. జాతీయ భద్రత, ఆహార భద్రత, ప్రజా పంపిణీ వ్యవస్థ అమలుకు సంబంధించిన ఉత్తమ విధానాలు, పంటల వైవిధ్యం, ఆహార భద్రత, ఆహారం నిల్వ రంగంలో సంస్కరణలు తదితర అంశాలపై చర్చించేందుకు ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి గోయల్ మాట్లాడుతూ, 'ఒక దేశం, ఒకే రేషన్ కార్డు (ఒ.ఎన్.ఒ.ఆర్.సి.)' పథకం కింద భారతదేశం ఇపుడు వందశాతం అనుసంధానం సాధించిందన్నారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ఇతర సంబంధి భాగస్వామ్య వర్గాలకు ఆయన అభినందనలు తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేదా కేంద్రపాలిత ప్రాంతంలో అయినా రేషన్ కార్డుదారుడు రేషన్ తీసుకునే స్వేచ్ఛను కల్పించే ప్రక్రియలో ఇప్పటివరకూ 45కోట్లమేర లావాదేవీలు జరిగాయని ఆయన చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఒకదేశం ఒకే రేషన్ కార్డు(ఒ.ఎన్.ఒ.ఆర్.సి.) పథకం,.. కోవిడ్ వైరస్ వ్యాప్తి సంక్షోభ సమయంలో వలసదారులకు, వలస కూలీలకు ఎంతగానో అండగా నిలిచిందన్నారు. డిజిటల్ పరిజ్ఞానంతో ఆధార్ అనుసంధాన ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని, ఇకపై ఆయుష్మాన్ కార్డు జారీ చేసేందుకు కూడా ఈ వ్యవస్థను వినియోగిస్తామని కేంద్రమంత్రి గోయల్ చెప్పారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ కార్డును జారీ చేసేందుకు ఇదే పద్ధతిని వినియోగిస్తున్నట్టు ఆయన ప్రస్తావించారు. పౌష్టికాహార భద్రతతో పాటుగా, ఆరోగ్య భద్రతను కూడా కల్పించేందుకు ఈ వ్యవస్థను వినియోగించే విషయం ఇతర రాష్ట్రాలు పరిశీలించాలని గోయల్ విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవస్థ ద్వారా వలస కూలీల పిల్లలకు చేపట్టాల్సిన వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని అనుసంధానం చేసి, వారికి వైద్యచికిత్సా సదుపాయాలను కల్పించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్రాలకు కల్పించే ఆహార సబ్సిడీకి సంబంధించి 2019-20 వరకూ పెండింగ్‌లో ఉన్న క్లెయిములు సమర్పించడానికి 2022 ఆగస్టు 15 వరకూ గడువు ఉందని గోయల్ అన్నారు. బకాయిలపై వచ్చే క్లెయిములను గడువు ముగిసిన తర్వాత పరిశీలించబోమని ఆయన పునరుద్ఘాటించారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పెండింగ్ బిల్లులను 2022 ఆగస్టు 15వ తేదీలోగా తగిన పత్రాలతో సమర్పిస్తే వాటిని పరిశీలిస్తామన్నారు. ఆతర్వాత 60 రోజుల్లో అంటే 2022 అక్టోబరు 15వ తేదీలోగా క్లెయిములకు సంబంధించిన బకాయిలను చెల్లిస్తామని చెప్పారు. అయితే, వచ్చే మూడు నెలల్లో అంటే 2022 జూలైనుంచి సెప్టెంబరు వరకూ వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు బిల్లులు సమర్పిస్తే, వాటికి 2023 జనవరి నెలాఖరులోగా చెల్లింపులు జరుగుతాయని అన్నారు. క్లెయిములు సమర్పణకు అంతకు మించి సమయం తీసుకునే రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఎలాంటి వడ్డీని చెల్లించబోమన్నారు. సబ్సిడీ క్లెయిముల పెండింగ్‌లో నిలిచిపోవడానికి కేంద్రంవద్ద నిధుల కొరత కారణం కాదని, ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తగిన సమాచారం పొందుపరచకపోవడమే కారణమని గోయల్ చెప్పారు. ఇక, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్) తనిఖీల్లో జాప్యం గురించి సమావేశంలో పలు రాష్ట్రాలు, కేంద్ర ప్రాంతాలు ప్రస్తావించగా, తనిఖీలు నిరాటంకంగా జరిగేలా కాగ్ వ్యవస్థతో సంప్రదింపులు జరపవలసిందిగా సంబంధిత అధికారులను కేంద్రమంత్రి గోయల్ ఆదేశించారు. 2020 ఏప్రిల్ తర్వాత వచ్చిన క్లెయిములన్నింటినీ డిజిటల్ పరిజ్ఞానంతో నిక్షిప్తంచేస్తామని చెప్పారు. కార్యక్రమానికి తెలంగాణ, ఒడిశా, జార్ఖండ్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, నాగాలాండ్ రాష్ట్రాలు హాజరు కాకపోవడం బాధాకరమన్నారు.

ఆహార భద్రత, ఆహార వ్యవస్థను వైవిధ్యంగా తీర్చిదిద్దడం, వరిపంటను మరింత పరిపుష్టం చేయడం తదితర అంశాలపై చర్చతో అంతకు ముందు సమావేశం ప్రారంభమైంది. చర్చకు సమన్వయకర్తగా బీహార్ ప్రభుత్వ ఆహార, వినియోగదార్ల హక్కుల రక్షణ శాఖ కార్యదర్శి వినయ్ కుమార్ వ్యవహరించారు. కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ సీనియర్ ఆర్థిక సలహాదారు శ్రీమతి మమతా శంకర్, అఖిల భారత వైద్య విజ్ఞాన అధ్యయన సంస్థ (ఎయిమ్స్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అదనపు ప్రొఫెసర్ డాక్టర్ కపిల్ యాదవ్, ప్రపంచ ఆహార పథకం పౌష్టికాహార విభాగం అధిపతి డాక్టర్ సరీఖా యూనుస్, భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐ.సి.ఎం.ఆర్.)-జాతీయ పౌష్టికాహార సంస్థ (ఎన్.ఐ.ఎన్.) సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.ఎస్. రాధిక, ఐక్యరాజ్య సమతి ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఒ.) భారతీయ విభాగం కన్సల్టెంట్ డాక్టర్ కొండారెడ్డి చవ్వా ఈ చర్చలో పాలుపంచుకున్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్, జులై 7(నేటినిజం ప్రతినిధి): తొర్రూర్ డివిజన్ కేంద్రం, పెద్దవంగర మండల కేంద్రంలలో ఎమ్మార్పీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపినారు. ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ తోరూర్ డివిజన్ ఇంచార్జ్ మంద యాకమల్లు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చలి వెంకన్న మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 28 సంవత్సరాలు గడిచి ఎమ్మార్పీఎస్ చాలా ఉద్యమాల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అగ్రవర్ణాల పేదలకు ఆరోగ్యశ్రీ ఆరు కిలోల బియ్యం వృద్ధులు వితంతుల పింఛన్లు సాధించిపెట్టిన ఘనత ఎమ్మార్పీస్ అని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం గవర్నమెంట్ వచ్చిన 100 రోజుల్లోనే ఏబిసిడి వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపికి రెండు తెలుగు రాష్ట్రాలలో పతనం తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు జాతీయ సమావేశాలు హైదరాబాదులో జరుగుతుంటే ఏబిసిడి వర్గీకరణ ఆవేదనను చెప్పుకోవడానికి సభలోకి వెళితే ఎమ్మార్పీఎస్ నాయకులను విపరీతంగా కొట్టి అవమానపరిచారు. ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేశారు. కాబట్టి బిజెపికి తెలంగాణలో ఆంధ్రలో పతనం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. భూక్య.గిరి నాయక్ ఎమ్మార్పీఎస్ నాయకులు మంకాల జగన్ మాదిగ ఎమ్మార్పీఎస్ పెద్దొంగర మండల అధ్యక్షులు ఈదురు సైదులు మాదిగ తొర్రూర్ మండల నాయకులు శోభన్ బాబు మాదిగ. రాములు మాదిగ వెంకన్న మాదిగ కుమార్ మాదిగ రమేష్ మాదిగ వెంకటేష్ మాదిగ శ్రీకాంత్ మాదిగ తదిరులు పాల్గొన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీఎస్ పెద్ద వంగర మండలం అధ్యక్షుడు ఈదురు సైదులు మాదిగ ఘనంగా జెండా ఎగురవేశారు మందకృష్ణ మాదిగ 28 సంవత్సరాలుగా మాదిగ జాతి అభివృద్ధి కోసం సుదీర్ఘంగా పోరాటం చేసి అనేక ఫలాలను సాధించిపెట్టారు మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సి వర్గీకరణ చివరి దశలో ఉందని అందుకు మన మాదిగలు మొత్తం యుద్ధంకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి చిలక సంపత్ మాదిగ విహెచ్పిఎస్ మండల మహిళా అధ్యక్షురాలు శివరాత్రి సుగుణ జిల్లా నాయకుడు బచ్చలి వెంకన్న మాదిగ తోరూరు మండల ఇన్చార్జి మందయాకములు మాదిగ ఎల్ హెచ్ పి ఎస్ గిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ప్రధానం- జిల్లా కలెక్టర్ కే శశాంకనెల్లి

మహబూబాబాద్, జులై 7(నేటినిజం ప్రతినిధి): విద్యార్థుల ఉన్నతవైన భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ప్రధానమని జిల్లా కలెక్టర్ కె శశాంక అన్నారు. గురువారం మధ్యాహ్నం నెల్లికుదురు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల కు రోడ్డు మార్గం సరిగ్గా లేనందున, వెంటనే ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి గాని, గ్రామ పంచాయతీ నిధుల నుండి సిసి రోడ్లు, ప్రహరీ గోడ నిర్మాణం చేయించాలని, పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలని , బ్లేడ్ ట్రాక్టర్ తో పాఠశాల ఆవరణమంతా వర్షపు నీరు నిల్వ ఉండకుండా మట్టితో చదును చేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను ఆదేశించారు. 194 మంది విద్యార్థినిలు,20 అధ్యాపకురాలు ఉన్నారని తెలిపారు. విద్యార్థులు భోజనం చేసే డైనింగ్ హాల్ ను, వంటగదిని పరిశీలించి, పిల్లలు వైరల్ వ్యాధుల బారిన పడకుండా వంట చేస్తున్నపుడు వడ్డీనీచే సమయంలో తగు జాగ్రత్తలు వహించాలని, స్టాక్ అన్నీ సరిపడా ఉన్నాయాని, మిషన్ భగీరథ వాటర్ , బోర్ వెల్, కుక్ కామాటిస్ లు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. 7 ,10 వ తరగతి గదులను సందర్శించి వారితో మాట్లాడుతూ, జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల్లో మొదటి స్థానంలో ఉండాలని, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 32 మంది కి 20 మంది తగ్గకుండా 10/10 జి పి ఏ మార్కులు సాధించే దిశగా ఏకాగ్రతతో చదవాలని, ఆర్థికంగా, స్వాతంత్ర్యం గా జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్ళుటకు, మన కష్టాన్ని మనం నమ్ముకున్నప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని, అన్ని సమస్యల పరిష్కార మార్గం చదువు ఒక్కటేనని, సమయానికి చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధతో ప్రణాళికాబద్ధంగా చదవాలని అన్నారు. ప్రతి హాస్టల్ కు ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ విధిగా తనిఖీలు చేయాలని, ఫ్యాన్లు అమర్చాలని, ఎప్పటికప్పుడు క్లీనింగ్ ఉండాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటి, నీరు పోసి వాటిని బాధ్యతగా పెంచాలని, కార్యాలయంకు పనుల నిమ్మితం వచ్చేవారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. మండలం నుండి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయుటకు స్థల సేకరణ వెంటనే చేయాలని, జి పి ల ల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, డంపింగ్ యార్డ్, సే గ్రీయేషన్ షెడ్ లు వైకుంఠ దామాల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తూ, వాడకంలోకి తీసుకురావాలని మన ఊరు మన బడి లో ఎంపికైన 22 పాఠశాలల్లో ఈ నెల చివరి నాటికి పనులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యలు పునరావృతం కాకుండా సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార దిశగా అధికారుల సమిష్టి తో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డి ఈ ఓ అబ్దుల్ హై, మండల ప్రత్యేక అధికారి డి హెచ్ ఎస్ ఓ సూర్యనారాయణ, ఆర్ డి ఓ ఒ రమేష్, తహసిల్దార్ యోగేశ్వర్, ఎంపీడీవో శేషాద్రి, ఆర్ డ బి ఈఈ తానేశ్వర్, డి ఈ రాజేందర్, హెచ్ ఎం ఈ సుమలత, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు.

ఇది కేవలం ఉంగరం మాత్రమే కాదు-నా ఆరోగ్యపరిస్థితిని తెలియజేసే మిషన్ - చంద్రబాబునాయుడు

న్యూఢిల్లీ, జులై 7: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగిన టీడీపీ మినీ మహానాడుకు హాజరయ్యారు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు. ఎంతో సాదా సీదాగా కనిపించే చంద్రబాబు వేలికి ఓ ప్లాటినం రింగ్ కనపడింది.

దాంతో అసలు విషయం ఏంటా అని ఆరా తీశారు పార్టీ నేతలు. దాంతో చంద్రబాబు ఆ ఉంగరం ప్రత్యేకతలను వివరించారు. తన వేలికి ప్లాటినం ఉంగరం కొత్తగా చేరిన మాట వాస్తవమేనని చెప్పిన చంద్రబాబు.. అది కేవలం ఉంగరం మాత్రమే కాదని, అది తన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేసే పరికరమని చెప్పారు. ప్లాటినం ఉంగరంలో ఓ చిప్ ఉందని? అది తన హార్ట్ బీట్, స్లీపింగ్ అవర్స్, ఆహారం.. తదితర అంశాలన్నింటినీ రికార్డు చేస్తుందని చెప్పారు. ఆ వివరాలను ప్లాటినం ఉంగరం ఎప్పటికప్పుడు తన కంప్యూటర్‌కు పంపుతుందని కూడా చంద్రబాబు తెలిపారు. రోజూ నిద్ర లేచిన వెంటనే కంప్యూటర్‌లో ప్లాటినం ఉంగరం పంపిన రిపోర్ట్ చెక్ చేసుకుంటానని, రోజువారీగా జరగాల్సిన చర్యల్లో ఏది తప్పుగా ఉందన్న విషయాన్ని అది ఇట్టే చెప్పేస్తుందని ఆయన వెల్లడించారు. ఆ నివేదికను చెక్ చేసుకుని నిన్న ఏం తప్పు చేశామన్న విషయాన్ని గుర్తించి? అది మరలా పునరావృతం కాకుండా చూసుకుంటూ తన ఆరోగ్యాన్నికాపాడుకుంటానని ఆయన తెలిపారు.

ప్రపంచకప్‌కు ముందే భారత్-పాక్ పోరు.. ఫైనల్‌కు వెళ్తే పండుగే..

హైదరాబాద్, జులై 7:ఈ ఏడాది ఆస్ట్రేలియా వేదికగా అక్టోబర్ నుంచి ప్రారంభం కావాల్సి ఉన్న టీ20 ప్రపంచకప్ లో భారత జట్టు పాకిస్తాన్ తో జరిగే మ్యాచ్ తో తమ ప్రయాణం ఆరంభించనుంది. అయితే అంతకుముందే ఇరు జట్ల అభిమానులకు దాయాది దేశాల సమరం వీక్షించే అవకాశం దక్కనుంది. అది కూడా వచ్చే నెలలోనే. ఆగస్టులో జరుగబోయే ఆసియా కప్ లో చిరకాల ప్రత్యర్థులు తలపడబోతున్నాయి.

షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించాల్సి ఉన్న ఆసియాకప్ నిర్వహణపై గతంలో నీలి నీడలు కమ్ముకున్నాయి. శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో అసలు ఈ టోర్నీ జరుగుతు

ఎమ్మార్పీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జులై 7 (నేటినిజం ప్రతినిధి): , వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సుంకపాక దామోదర్ మాట్లాడుతూ ఎస్సీల్లో వర్గీకరణకై స్థాపించబడిన ఎమ్మార్పీఎస్ వర్గీకరణతో పాటుగా అనేక అంశాలపై పోరాటం చేసి ఫలితాలను సాధించిందన్నారు. మందకృష్ణ జన్మదినం ఈ రోజు కావడం చాలా ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరుడు అడ్డ జైపాల్ రెడ్డి, గ్రామ ఎంపీటీసీ వెల్మనరసవ్వ, బాల్రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎడపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఎడపల్లి అనిల్ కుమార్, కుల పెద్ద మనిషి కాదాసు పోచయ్య, పరుశరాములు, రాజయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది లక్ష్మయ్య, నరసయ్య, రాజు, వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

బక్రీద్ నమాజ్ సందర్భంగా ఈద్గాహ్‌లను సందర్శించిన మేయర్.. ఎంఐఎం నేతలు

కరీంనగర్ , జులై 7: (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 10వ తేదీన ఈదుల్ అజ్హ బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్ నమాజ్ ఏర్పాట్ల కోసం గురువారం నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ సేవా ఇస్లావత్, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు ఆ పార్టీ కార్పొరేటర్లు నగరంలోని ఈద్గాహ్ లను సందర్శించారు. చింతకుంట, పద్మనగర్, సాలెహా నగర్, సిరిసిల్ల బైపాస్ రోడ్ ఈద్గాహ్ లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈద్ నమాజ్ కు ఎలాంటి లోటుపాట్లు లేకుండా, అన్ని సౌకర్యాలతో ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఏటా నగర పాలక సంస్థ పండుగల నమాజ్ లకు భారీగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. వాహనాల పార్కింగ్, షామియాన, టెంట్, గ్రీన్ మ్యాట్, త్రాగునీటి వసతి, మైక్ సౌండ్ సిస్టం, ఈద్ గాహ్ ల పరిసరాలను శుభ్రం చేయడం, ముస్లిం వార్డుల్లో బ్లీచింగ్ పౌడర్, పశు వ్యర్థాలను తొలగించుటకై ప్రత్యేక పారిశుద్ధ్యం కోసం సిబ్బంది డ్రైవ్ చేయుట వంటి సౌకర్యాలను అంతరాయం లేకుండా దగ్గరుండి చూడాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, సహాయ కార్యదర్శి సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, కార్పొరేటర్లు సూదగొని మాధవి కృష్ణ గౌడ్, ఫిరోజ్ అఖీల్, మహ్మద్ శర్ఫుద్దీన్, నాయకులు ఆతిన, అజర్ దబీర్ తదితరులు పాల్గొన్నారు.

13న షిర్డిసాయి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు..

హైదరాబాద్, జులై 7:ఈ నెల 13న షిర్డిసాయి ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆలయకమిటీ చైర్మన్, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి తెలిపారు. ఉదయం 4.15గంటలకు స్వామివారికి కాకడహారతి, 5.30గంటలకు స్వామివారికి అష్టద్రవ్యములతో అష్టాభిషేకం, 6.30 గంటలకు మూలమ(లక్ష్మీగణపతి, దత్తాత్రేయ, రుద్రహోమం), 8గంటలకు గురుపూజ మహోత్సవం, ద్వాదశ హారుతలు,

తీర్థప్రసాద వితరణ, 10గంటలకు సాయిస త్యవ్రతాలు, 11గంటలకు సాయి భజన, 12గంటలకు సాయి మధ్యాహ్నా హరతి, మధ్యాహ్నం 12.30 అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6గంటలకు సాయిదూప హారతి, సాయంత్రం 6:30సాయి పల్లకి సేవ అనంతరం సాయిభజన, రాత్రి 8:30 గంటలకు సాయి శేజహారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

కళయే దైవం

ఆరాధన కల్చరల్ అసోసియేషన్ 27వ వార్షికోత్సవం

విజయంలో భార్యాభర్తల భాగస్వామ్యం

తేది : 08-07-2022, శుక్రవారం, సా॥ 5 గం॥లకు,
వేదిక : శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్.

ముఖ్య అతిథి :
జస్టిస్ జి.భవానీ ప్రసాద్
ఏ.పి. హైకోర్ట్ పూర్వ న్యాయమూర్తి,
ఏ.పి. ఇ.ఆర్.సి. పూర్వ అధ్యక్షులు

సన్మాన కర్తలు :
శ్రీ వెలుకూచి సోమశేఖర శర్మ, శ్రీమతి జయలక్ష్మి
ప్రధాన అర్చకులు, శ్రీ గణేశ్ దేవాలయం, సికింద్రాబాద్

సభాధ్యక్షులు :
లయన్ చిల్లా రాజశేఖర రెడ్డి
అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్య

గౌరవ అతిథి :
శ్రీ జి.హనుమంతరావు
చైర్మన్, గంగోత్రి గో నిలయం

అతిథి సత్కారం :
శ్రీ బొట్ల శ్రీనివాస్
కార్పొరేటర్ జనగామ, బి.జె.పి. నాయకులు

దీపారాధన :
శ్రీమతి శైలజ
కళాపోషకులు

శుభాకాంక్షలు :
శ్రీ తిరుమాని చంద్రశేఖర్
సెన్సార్ బోర్డ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్

పురస్కార గ్రహీతలు

పాత్రికేయ పురస్కారం : శ్రీ భండారు శ్రీనివాస రావు, సీనియర్ పాత్రికేయులు
వై.కె. స్మారక పురస్కారం : శ్రీ మద్దాల రఘురామ్, కిన్నెర సంస్థ వ్యవస్థాపకులు
జవ్వాది రామారావు స్మారక పురస్కారం : శ్రీ గెడ్డె వరప్రసాద్, సీనియర్ నటులు, దర్శకులు
నృత్యరంగ పురస్కారం : శ్రీమతి నిర్మలా ప్రభాకర్, తెలుగు యూనివర్సిటీ ఇ.సి. సభ్యురాలు

యం.రమణాచారి, ఉపాధ్యక్షులు
మనోహర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ
P.T.O.
లోకం కృష్ణయ్య, ఆరాధన వ్యవస్థాపకులు
సెల్ : 9346427699

వచ్చే దశాబ్దం మనదే- కూ యాప్ సీఈవో

హైదరాబాద్, జులై 7:భారతదేశపు మొట్టమొదటి బహుభాషా మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన ఐనీనీ ంజూజూ, ప్రారంభించినప్పటి నుండి వినూత్నమైన కొత్త ఫీచర్లతో సోషల్ మీడియా దిగ్గజాలకు సవాలు విసురుతోంది. భారతదేశం నుండి ప్రపంచానికి తయారు చేయబడిన ఈ ప్లాట్ ఫారమ్ నైజీరియాలో కూడా ఉపయోగించబడుతోంది. భవిష్యత్తులో ప్రపంచంలోని ఇతర దేశాలలో దాని విజయం కూడా కనిపిస్తుంది. ఇంగ్లీషు మాట్లాడని ప్రతి వ్యక్తికి భావప్రకటనా స్వేచ్ఛ కలగా ప్రారంభమైన ఈ స్టార్టప్ నేడు చాలా పురోగమిస్తోంది. అలాగే దాని విజయం అనేక ఫోరమ్‌లలో ప్రస్తావించబడింది. ప్రస్తుత వృద్ధి, భవిష్యత్తు ప్రణాళికల దృష్ట్యా, వచ్చే దశాబ్దం మనదేనని కు యాప్ సీఈఓ అండ్ సహ వ్యవస్థాపకుడు అప్రమయ రాధాకృష్ణ అన్నారు. వాస్తవానికి గుజరాత్ లోని గాంధీనగర్‌లో డిజిటల్ ఇండియా వీక్ నిర్వహించబడింది. భారత ప్రభుత్వం నిర్వహించిన ఈ డిజిటల్ ఇండియా వీక్‌ను ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ప్రార ంభించారు. రెండో రోజు కార్యక్రమంలో స్టార్టప్ సదస్సు నిర్వహించారు. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టెక్ స్టార్టప్‌లు పాల్గొని, ప్రధాని మోడీ కలలుగన్న డిజిటల్ ఇండియాకు అనుగుణంగా తమ భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా టెక్నాలజీ ఇండియా అండ్ ది వరల్డ్ అనే అంశంపై 'క్యాటలైజింగ్ న్యూ ఇండియా టేక్స్' అనే అంశంపై ఆసక్తికరమైన సెషన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని కొత్త స్టార్టప్‌లతో పాటు, కు యాప్ సీఈఓ అప్రమయ రాధాకృష్ణ కూడా పాల్గొని, టెక్నాలజీ ద్వారా భారత దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రణా ళికతో పాటు ఈ దేశీయ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ శక్తిని పరిచ యం చేశారు. దీని తర్వాత అతను తన కూ పోస్ట్‌లో ఇలా రాశాడు. 'గాంధీనగర్‌లో డిజిటల్ ఇండియా వీక్‌లో పాల్గొన్నాను! ఇక్కడ ఎంత సానుకూల వాతావరణం! ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో మన కేంద్ర మంత్రులు రాజీవ్ చంద్రశేఖర్, అశ్విని వైష్ణవ్‌లు అన్ని అత్యుత్తమ డిజిటల్ కార్యక్రమాలను ప్రారంభించడం చాలా గొప్ప విషయం. వచ్చే దశాబ్దం మనది.

పట్టుదల, కృషి ఉంటే ప్రభుత్వ కొలువు సులభం-జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జులై 7 (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ యువతీ ,యువకుల కొరకు జిల్లా పోలీస్ శాఖ, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల నిమిత్తం నిరహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి అడిషినల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) సత్యప్రసాద్ తో కలసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రభుత్వ ఉద్యోగాల నిమిత్తం పోలీస్ శాఖ, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకొని కృషి, పట్టుదలతో చదివి ప్రభుత్వ కొలువులు సాధించాలని అన్నారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో కొత్తగా నిర్మించిన అంబేద్కర్ భవనంను ఉచిత శిక్షణ శిబిరానికి 70 రోజుల పాటు వినియోగించడం జరిగింది అని అన్నారు. 70 రోజుల శిక్షణ శిబిరంలో నిష్ణాతులైన అధ్యపక బృదం చేత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది అన్నారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐల పరీక్షల తేదీ వెల్లడించిన సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలకు చాలా పోటీ ఉందని, కావున సమయాన్ని అందరూ సరైన విధంగా ఉపయోగించుకోవాలని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రిపరేషన్ చేసుకోవాలని సూచించారు. కొద్దిరోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాను, సెల్ ఫోన్ ను ఎంత వరకు అవసరమో అంతే మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రిలిమినారి లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు తరువాత నిర్వహించే ఫిజికల్ టెస్ట్ మరియు ఫైనల్స్ కి శిక్షణ అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా ప్రవైట్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ భాస్కర్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ అధికారి మల్లికార్జున్, డిస్ట్రిక్ వెల్ఫేర్ అధికారి లక్ష్మీరాజం, ఓఎస్జి మైనర్ వెల్ఫేర్ అధికారి సర్వర్ మియా, డిఆర్డిఏ పాపారావు, సిఐ అనిల్ కుమార్, ఆర్ఐలు కుమారస్వామి, రజినీకాంత్, యాదగిరి సిబ్బంది అభ్యర్థులు పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

-టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి పులి రాంబాబు గౌడ్

రాజన్న సిరిసిల్ల, జులై 7 (నేటినిజం ప్రతినిధి): దేశంలో రోజు రోజుకి వంట గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని

వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి పులి రాంబాబు గౌడ్ గారు అన్నారు. గురువారం వంట గ్యాస్ మీద 50 పెంచడం వలన ప్రస్తుత గ్యాస్ ధర 1105 రూపాయలకి చేరిందని న్నారు. దీనివల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజల మీద భారం పడుతుందని వాపోయారు. వెంటనే గ్యాస్ ధరల పెంపును విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే రాష్ట్రంలో సైతం కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సు ఛార్జ్ ఈ నాలుగు నెలల్లో 5 సార్లు పెంచి ప్రజలపై భారం మోపుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని, లేని యెడల తెలుగుదేశం పార్టీ పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, రాష్ట్ర కార్య నిర్వకా కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నందిపేట్ రమణ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోతె రాజిరెడ్డి, మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వలి మహ్మద్, బీసీ సెల్ స్టేట్ కార్యదర్శి గిన్నె రవి, వేములవాడ మండల అధ్యక్షుడు రామస్వామి గౌడ్, ఓగలవెని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

-టియుడబ్ల్యుజే హెచ్ 143 సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా

రాజన్న సిరిసిల్ల, జులై 7 (నేటినిజం ప్రతినిధి): జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందించాలని టియుడబ్ల్యుజే- హెచ్ 143 సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా కోరారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. జిల్లా అదనపు కలెక్టర్ ఖిమ్యానాయక్, జిల్లా విద్యాధికారి రాధా కిషన్ లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో జర్నలిస్టుల కుటుంబాలు ఆర్థికంగా చతికిలపడి పోయారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రసూల్, పాశం భాస్కర్ రెడ్డి, ఎండి రఫీక్, ఎల్లారెడ్డి, అలీ, షబ్బీర్, ఆనీం తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ అర్బన్ మండల (మహేంద్ర) మేదరి సంఘం ఎన్నిక

రాజన్న సిరిసిల్ల, జులై 7 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండల మేదరి (మహేంద్ర) సంఘం ఎన్నికలు గురువారం పట్టణంలోని సంఘ భవనంలో జరిగాయి అర్బన్ మండల అధ్యక్షుడిగా కనికరపు రమేష్, ప్రధాన కార్యదర్శిగా కనికరపు వెంకటేశం, కోశాధికారిగా అలిపి రెడ్డి బాలకృష్ణ, ప్రచార కార్యదర్శిగా కనికరపు అనిల్ లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రమేష్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మొదటగా సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మేదరి సంఘ సభ్యుల శ్రేయస్సు కొరకు పాటుపడతానని, ప్రభుత్వ నుండి మేదరి సంఘానికి రావలసిన ఫెడరేషన్ నిధులు కానీ, సంఘ కుల భవనాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవాధ్యక్షులు కోన శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కనికరపు రాజన్న, ప్రధాన కార్యదర్శి పోతు బాలయ్య, కనికరపు దేవరాజ్, కనికరపు నర్సయ్య, కనికరపు రాజనర్సు, కనికరపు దేవయ్య, కనికరపు లచ్చయ్య, కనికరపు మహేష్, కనికరపు రవి, కనికరపు తిరుపతి, జొర్రిగ భూమయ్య, నోముల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేసిన మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జులై 7: పిల్లల సంక్షేమం మరియు పునరావాసం కోసం గతంలో బాలల రక్షణ సేవల పథకంగా అమలు జరిగిన పథకాన్ని మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2009-10 నుంచి కేంద్ర ప్రాయోజిత పథకంగా "మిషన్ వాత్సల్య" పథకాన్ని అమలు చేస్తోంది. భారతదేశంలోని ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన బాల్యాన్ని అందించడం లక్ష్యంగా మిషన్ వాత్సల్య అమలు జరుగుతోంది. పిల్లల పూర్తి సామర్థ్యాన్ని గుర్తించి అన్ని రంగాల్లో అన్ని విధాలుగా వారు అభివృద్ధి సాధించేందుకు పథకం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది. పిల్లలు సుస్థిర అభివృద్ధి సాధించేందుకు అవసరమైన పరిస్థితులు కల్పించడం, జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2015 నిబంధనలు పూర్తిగా అమలు జరిగేలా చూసి, ఎస్డీజీ లక్ష్యాలను సాధించడంలో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు మిషన్ సహకారం అందిస్తుంది. పిల్లల్లో మార్పు తెచ్చేందుకు క్లిష్ట పరిస్థితుల్లో సంస్థలతో సంబంధం లేకుండా కుటుంబ ఆధారిత సంస్థీకరణ సూత్రం ఆధారంగా మిషన్ వాత్సల్య చివరి ప్రయత్నంగా సంరక్షణను ప్రోత్సహిస్తుంది.

చట్టబద్ధమైన సంస్థల పనితీరును మెరుగు పరచడం, లోపాలు లేకుండా సేవలను అందించే వ్యవస్థను బలోపేతం చేయడం, ఉన్నత స్థాయి సంస్థాగత సంరక్షణ/సేవలు, సంస్థలతో సంబంధం లేకుండా సమాజ భాగస్వామ్యంతో సంరక్షణ చర్యలను ప్రోత్సహించడం, అత్యవసర ఔట్రీచ్ సేవలు, శిక్షణ మరియు సామర్థ్యం పెంపుదల అంశాలతో "మిషన్ వాత్సల్య" అమలవుతోంది.

పథకం అమలు కోసం మంత్రిత్వ శాఖతో అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు మెమోరాండం ఆఫ్ అండర్‌టేకింగ్ పై సంతకం చేశాయి. కేంద్ర ప్రాయోజిత పథకంగా కేంద్రం మరియు రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాల మధ్య నిర్దేశిత వ్యయ భాగస్వామ్య నిష్పత్తి ప్రకారం మిషన్ వాత్సల్య అమలు చేయబడుతుంది.

మిషన్ వాత్సల్య పథకం అమలుకు సంబంధించి మంత్రిత్వ శాఖ వివరణాత్మక మార్గదర్శకాలను జారీ చేసింది. మిషన్ వాత్సల్య పథకం మార్గదర్శకాల ఆర్థిక నిబంధనల ఆధారంగా 2022-23 సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలు మరియు ఆర్థిక ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది. 01 ఏప్రిల్, 2022 నుంచి మిషన్ వాత్సల్య పథకం నిబంధనలు వర్తిస్తాయి.

ఉనికికి కోసం రాజన్న గుడిపై రాజకీయం సరైందికాదు-టీఆరెస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు

ఖమ్మం, జులై 7: (నేటినిజం ప్రతినిధి): ధి వేములవాడ రాజన్న గుడిపై రాజకీయాలు చేయడం సరైందికాదని టీఆరెస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారంవేములవాడ పట్టణంలోని సంగీత నిలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ తెరాస నాయకులు మాట్లాడుతూ ఆలయ ఈవో వైఖరిపై బీజేపీ నాయకులు ఇచ్చిన పట్టణ బంద్ పిలుపును ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆలయ ఈవో తప్పు చేస్తే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి కానీ, పట్టణ బందుకు పిలుపు నివ్వడం సరైనది కాదన్నారు.

బందు వలన పట్టణ ప్రజలు వ్యాపారులు,రాజన్న భక్తులను ఇబ్బంది చేసిన వారవుతారన్నారు.

బిజెపి నాయకులు వేములవాడ పట్టణ బందు పిలుపునివ్వడం సరైనది వారు అన్నారు. రాజన్న గుడి పైన రాజకీయం మానుకోవాలని, దెవాలయాన్ని పవిత్రతతో చూడాలి అన్నారు. స్వంత రాజకీయాల ఉనికి కోసం ప్రజలను, రాజన్న భక్తులను, వ్యాపారులను ఇబ్బంది గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి నీచమైన రాజకీయం మానుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొలాస నరేందర్, కౌన్సిలర్లు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కట్కూరీ శ్రీనివాస్, నాయకులు రామతీర్థం రాజు, నామాల లక్ష్మిరాజం, కుమ్మరి శ్రీనివాస్, నీలం శేఖర్, పీర్ మహమ్మద్, నీరటి మల్లేశం, రాపల్లి శ్రీధర్, కృపల్, గడ్డమీద రాజు, పెంట బాబు, గౌస్ బాబ,టైలర్ శ్రీనివాస్, రాము, భాస్కర్, తెరాస నాయకులు పాల్గొన్నారు.

ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు లేకుండా జాగ్రత్త వహించాలి

కరీంనగర్ , జులై 7: (నేటినిజం ప్రతినిధి): గోవధ నిషేధ చట్టాన్ని ప్రతి ముస్లింలు తప్పక పాటించాలనిసదర్ ఖాజీ హాఫిజ్ మంఖబత్ శాఖాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఖాజీ సాబ్ మాట్లాడుతూ గంగా జామున తెహజీబ్ మత సామరస్యన్ని పాటిస్తూ బక్రీద్ పండుగ జరుపుకోవాలని అన్నారు. సభ్యులు. సమాజం లో అన్ని వర్గాల ప్రజలు కలిసి మెల్సి అన్నదమ్ములా గా వుండాలని యావత్తు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. బక్రీద్ పండుగ ఉన్నందున ముస్లింలు ఖుర్బానీ పేరిట ఆవులను వధ చేయరాదని పేర్కొన్నారు. గోవధ నిషేధ చట్టాన్ని తప్పక పాటించాలని సూచించారు. దేశంలోని చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత,సమగ్రత కోసం ఆవులను వధించకూడదని తెలిపారు.పవిత్ర బక్రీద్ మాసం రాబోవుతుందని,బక్రీద్ మాసంలో ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని,ఇది చట్ట రీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే,నిర్వహించే పనులు,కార్యాలు,కార్యక్రమాలతో సమాజంలో నివసించే తోటి ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా మెదలాలని, మహానీయ మొహమ్మద్ ప్రవక్త (నల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి,సాంప్రదాయలకు పెట్టింది పేరని,అందుకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు.అన్ని మతాల వారిని గౌరవిస్తూ గంగా-జమునా తెహజీబ్ మతసామరస్యాన్ని పాటిస్తూ శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్నారు.ఈ కరోనా వ్యాధి ప్రబలుతున్న సమయంలో ప్రతి ఒక్కరు భౌతిక దూరం పాటిస్తూ,విధిగా మాస్కులు ధరించి,ఎప్పటికప్పుడు శానిటైజ్ చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాని కోరారు. ముస్లిం సోదరులందరూ మేకపోతు.గొర్రె దున్నపోతు లాంటి పశువులను బక్రీద్ పండుగలో కుర్బాని కొరకు వాడాలి తప్ప ఇతర పశువులను కుర్బాని సందర్భంలో వాడకూడదని కోరారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి ఘర్షణాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఈదుల్ జుహ బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం సోదరులందరికీ విజ్ఞప్తి చేశారు ఆదివారం రోజు జరగబోయే ఈదుల్ జోహా బక్రీద్ పండుగను వర్షం లేకున్నట్లయితే ఈద్గా మైదానంలో పండుగను ఘనంగా జరుపుకోవచ్చు. వర్షం కురిసినట్లయితే సమీప మసీదులలో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులందరూ జరుపుకోవాలని అందరూ కలిసి మెలిసి హిందూ ముస్లిం సోదరులందరికీ ఒకరికి ఒకరు పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్పుకోవాలి గంగా జమున లాగా కలిసి మెలిసి అన్ని పండుగలను హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలిసి జరుపుకోవాలని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేయాలని అందరిని ఈ సందర్భంగా కోరారు. ప్రతి ఒక్క ముస్లిం వ్యక్తి ప్రభుత్వ అధికారులకు పోలీసులకు ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలి ప్రభుత్వ అధికారులకు పాటు పోలీస్ అధికారులు చెప్పే మాటలను ప్రతి ఒక్కరు వినాలి అన్ని రకాలుగా వారికి సహకరించలని ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. బక్రీద్ పండుగ ఈదుల్ జుహాను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు అందరికీ విజ్ఞప్తి చేశారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.